నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 12, జనవరి 2026 16 పేజీలు





2లో...

## సాంకేతికతను దుర్వినియోగం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

**జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త
భూముల రిజిస్ట్రేషన్ల విషయంలో

# వణికిస్తున్న.. చలి గాలులు

- మరో మూడు నాలుగు రోజులు
- శీతల గాలుల ప్రభావం
- రాత్రిపూట ప్రయాణానికి జంకుతున్న జనం
- ప్రయాణికులతో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిట

## బెంబేలెత్తుతున్న జనం

**పగటిపూట ప్రయాణానికి ప్రాధాన్యత**





2లో..

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** శీతల గాలుల ప్రభావము జనజీవనంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. రెండు రోజులుగా శీతల గాలులు వణికిస్తున్నాయి. మరో మూడు నాలుగు రోజులు ఇదే పరిస్థితి కొనసాగుతుందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఒకవైపు చలి తీవ్రత మరోవైపు శీతల గాలుల ప్రభావము జనాన్ని అవస్థలకు గురిచేస్తుంది. రాత్రి ఉష్ణోగ్రతలు పూర్తిస్థాయిలో పడిపోతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు కూడా అంతంత మాత్రంగానే నమోదు అవుతున్నాయి. కనిష్ట ఉష్ణోగ్రతలు రాష్ట్రవ్యాప్తంగా నమోదు అవుతున్నట్లు వాతావరణ శాఖ పేర్కొంటుంది.



2లో..

# ప్రమాదం అంచున.. జాన్ పహాడ్ మేజర్ కట్ట

- ఎల్బీనగర్ గ్రామానికి కూతవేటి దూరంలో గండి పడే ప్రమాదం....?
- కాల్వ నిండుగా ప్రవహిస్తున్న నీరు
- గండి పడితే వందలాదికరాలకు నష్టం జరిగే ప్రమాదం
- వెంటనే మరమ్మత్తులు చేయాలని కోరుతున్న రైతాంగం

**గరిడేపల్లి, జనవరి 11, ప్రభాతవార్త**

గరిడేపల్లి మండలం ఎల్బీనగర్ గ్రామంలో ఉన్న జాన్పహాడ్ మేజర్ (పదవ నెంబర్ కాల్వ) కట్ట కు ప్రమాదం పొంచి ఉంది. ప్రస్తుతం జాన్ పహాడ్ మేజర్ కు సాగర్ ఎడమ ప్రధాన కాలవ నుంచి పూర్తిస్థాయిలో నీరు ప్రవహిస్తుంది. మిర్యాలగూడ కోదాడు ప్రధాన రహదారిపై ఉన్న ఈ మేజర్ కాలువ కింద 33,500 ఎకరాలు పంట సాగు అవుతుంది. జాన్ పాడ్ మేజర్ కు సాగర్ ఎడమ ప్రధాన కాలవ నుంచి ఎల్బీనగర్ శివారు వరకు 8 సంవత్సరాల క్రితం కాలవ కట్టలకు రెండు వైపులా లైనింగులు నిర్మించారు. ఈ లైనింగ్ లు అక్కడక్కడ దెబ్బతిని సిమెంటు రాలిపోయి ఉంది. ఎల్బీనగర్ నుంచి



2లో..

# యాదగిరిగుట్టలో ఘనంగా కూడార్రై ఉత్సవాలు

**భక్తిశ్రద్ధలతో ధనుర్మాస వేడుకలు**

యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాతవార్త)
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి క్షేత్రం పాతగుట్ట, యాదగిరి కొండపై ఆదివారం 27వ రోజు ధనుర్మాస వ్రతం, కూడార్రై ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి

## వణికిస్తున్న చలి గాలులు

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ రాష్ట్రం వైపు తూర్పు ఆగ్నేయ దిశల నుంచి దిగువ స్థాయి గాలులు వీస్తుండడంతో రానున్న మూడు నాలుగు రోజుల్లో చలితోపాటు 11 నుంచి 15 డిగ్రీల నడుమ ఉష్ణోగ్రతలు నమోదు కావచ్చని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు. రెండు రోజులుగా శీతల గాలులు బెంబేలెత్తిస్తున్నాయి. తీవ్ర చలితో ఇంటికే పరిమితమవుతున్న జనం శీతల గాలులతో చికాకు పడుతున్నారు. ఈ విధమైన ఎముకలు కొరికే చలిని ఎప్పుడూ చూడలేదని జనం పేర్కొంటున్నారు. ఒకవైపు పొగ మంచు మరోవైపు చలి, శీతల గాలులు ప్రయాణాలకు ఇబ్బందిగా మారింది. ఉదయం 10 గంటల తర్వాతే ప్రయాణము ప్రారంభించాల్సిన పరిస్థితి నెలకొంది. సాయంత్రం ఐదు ,ఆరు గంటలకు ప్రయాణాలు నిలిపివేయక తప్పడం లేదు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రభుత్వము సెలవులు ప్రకటించడంతో తెలంగాణ ప్రాంతం నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి ప్రయాణించే వారు డే సమయం ప్రయాణానికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారు. రాత్రి సమయంలో ప్రయాణించేందుకు జంకుతున్నారు. జాతీయ రహదారి 65 పై ఉదయం వేళల్లో వాహనాల రద్దీ తీవ్రమైంది. నిమిషానికి 45 నుంచి 50 వరకు వాహనాలు టోల్గేట్లను దాటుతున్నట్లు అంచనా వేశారు. దీనిని బట్టి డే సమయంలో ఎన్ని వాహనాలు జాతీయ రహదారిపై వెళ్తున్నాయో అర్థం అవుతుంది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరము ప్రయాణించే వారి సంఖ్య, వాహనాల సంఖ్య కూడా పెరిగింది. రాత్రి వేళల్లో ప్రయాణానికి పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతోనే అంతా ఉదయం వేళల్లో ప్రయాణిస్తుండడంతో రద్దీ తీవ్రంగా ఉందని అర్థమవుతుంది. ప్రయాణికులతో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. ఈనెల 20 వరకు జాతీయ రహదారిపై రద్దీ ఉంటుంది. చలిని, శీతల గాలులను సైతం లెక్కచేయకుండా పోలీస్ శాఖ సిబ్బంది నిరంతరము పర్యవేక్షిస్తున్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. రాత్రి సమయంలో కూడా పెట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రయాణిస్తున్న వాహనాలను గమనిస్తున్నారు. ఇది ఇలా ఉండగా శీతల గాలులను తట్టుకునేందుకు మంకీ క్యాప్ లు, షట్టర్లు పొద్దస్తమానం వేసుకోక తప్పడం లేదు. ద్విచక్ర వాహనాల మీద ఉదయం వేళల్లో ప్రయాణించేటప్పుడు చేతులకు గ్లౌజులు, మంకీ క్యాప్ ధరించి వాహనాలను నడుపుతున్నారు. వృద్ధులు పూర్తిస్థాయిలో గృహాలకే పరిమితమయ్యారు. ఉదయం వేళల్లో శీతల గాలులను తట్టుకునేందుకు చలిమంటలు వేసుకుంటున్నారు. శీతల గాలుల కారణంగా ప్రతి ఒక్కరూ వేడినీళ్లతోనే స్నానాలను ఆచరిస్తున్నారు. ఇంతకుముందు చలి నీళ్లతో స్నానాలు ఆచరించిన జనం శీతల గాలుల కారణంగా వేడి నీళ్లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. హీటర్లు వినియోగిస్తున్నారు. చల్లనీలతో స్నానం చేసేందుకు ఎంత మాత్రం ఆసక్తి చూపటం లేదు. వాతావరణ శాఖ హెచ్చరికతో జనం మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వాతావరణం లో మార్పులు వస్తున్నాయి. ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు ఏర్పడుతున్నాయి. బంగాళాఖాతంలో మారుతున్న వాతావరణ పరిస్థితులు వాయుగుండాలి ప్రభావము రాష్ట్రానికి తూర్పు ఈశాన్య దిశల నుంచి వీస్తున్న గాలులతో శీతల గాలులు తీవ్రం కావడం దీంతో చలి కూడా పెరిగింది. ఈ నెలాఖరులో తేలికపాటి వర్షాలు కూడా పడవచ్చని వాతావరణ శాఖ పేర్కొంది. రాష్ట్రంలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీల సెల్సియస్ తక్కువగా నమోదు అవుతుంది. శనివారము నల్లగొండ జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రత 29.0 డిగ్రీల సెల్సియస్ నమోదు కాగా కనిష్ట ఉష్ణోగ్రత 13.2 డిగ్రీల సెల్సియస్ నమోదయింది. ఈ మాసంలో ఉష్ణోగ్రతలు హెచ్చుతగ్గులుగా నమోదు కావడం గాలుల ప్రభావంతో చలి తీవ్రంగా పెరగనున్నందున పరిస్థితులు గమనిస్తున్న జనం జాగ్రత్త పడుతున్నారు.

## ప్రమాదం అంచున జాన్ పహాడ్ మేజర్ కట్ట

(మొదటి పేజీ తరువాయి..)

నేరడచర్ల వైపుకు ఉన్న జాన్ పహాడ్ మేజర్ కాలువ కట్ట మెయిన్ రోడ్డు నుంచి సుమారు అర కిలోమీటర్ దూరంలో స్మశాన వాటిక సమీపంలో కాలవ కట్టకు వేసిన లైనింగ్ పూర్తిగా దెబ్బతిని పెద్ద గుంతగా ఏర్పడింది. ప్రస్తుతం ఇది గుంతగా ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో నీటి ప్రవాహం ప్రవహిస్తున్న కారణంగా మట్టి నాని బుంగపడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతోపాటు ఇదే మేజర్ కు ఎల్ 6 మైనర్ కాలువ సమీపంలో జాన్ పహాడ్ మేజర్ కు ఉన్న డ్రాపర్ కు కుడివైపు కట్టకు కూడా లైనింగ్ దెబ్బతిని కొద్దిగా గుంత ఏర్పడి మట్టి కనపడుతుంది. ఇక్కడ కూడా వెంటనే మరమ్మత్తులు చేయకుండా ఉంటే బుంగపడే అవకాశం ఉంటుందని రైతులు తెలిపారు. ఈ రెండు చోట్ల కాలువ కట్టకు గుంతలు ఏర్పడి మట్టి స్పష్టంగా కనబడుతుంది. గుంతకు అనుకొని నీరు పూర్తిస్థాయిలో కాలువలో ప్రవహిస్తుంది. దీన్ని ఇలాగే వదిలేస్తే నీటితో నాని బుంగపడే ప్రమాదం పొంచి ఉంది. కాల్వకట్టకు బుంగ పడితే కట్టకు సమీపంలో ఉన్న పంట పొలాలకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ రెండు చోట్ల వెంటనే యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయాలని రైతులు కోరుతున్నారు. ఇరిగేషన్ ఏఈ వివరణ : జాన్ పహాడ్ మేజర్ కాలువ కట్టకు లైనింగ్ దెబ్బతిని ప్రమాదం అంచున ఉన్న విషయాన్ని ఇరిగేషన్ ఏఈ నవీన్ దృష్టికి తీసుకురాగా లైనింగ్ దెబ్బతిని గుంతలు ఏర్పడిన మాట వాస్తవమేనని ఆయన తెలిపారు. ఇప్పటికే వాటిని పరిశీలించడం జరిగిందని ప్రస్తుతం ఎలాంటి ప్రమాదం జరిగే అవకాశం లేదని ఆయన తెలిపారు. లైనింగ్ దెబ్బతిని గుంతలు ఏర్పడ్డ రెండు ప్రాంతాలను ప్రస్తుతం తాత్కాలికంగా ఇసుక బస్తాలతో మరమ్మత్తు చేపడతామని తెలిపారు. రబి పంట పూర్తయిన అనంతరం ఈ రెండు ప్రాంతాల్లో వీటితోపాటు ఎక్కడైనా చిన్న చిన్న గుంతలు ఏర్పడ్డ ప్రాంతాలను గుర్తించి శాశ్వత మరమ్మతులు చేపడతామని ఆయన తెలిపారు. ఈ గుంతల తో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రెండు రోజుల్లో లైనింగ్ దెబ్బతిని కట్టకు గుంతలు ఏర్పడ్డ ప్రాంతంలో తాత్కాలిక మరమ్మతులు వెంటనే చేపడుతామని ఆయన హామీ ఇచ్చారు.

# యాదగిరిగుట్టలో ఘనంగా కూడార్ై ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి..)

నవకలశ తిరుమంజన స్నపనము నిర్వహించగా, స్వామివారి గోదా అమ్మవారి మాడవీధుల్లో అలంకార సేవ జరిపారు. గోదా అమ్మవారు గోపికలతో కూడి శ్రీకృష్ణ పరమాత్మని సేవిస్తూ, శంఖము, ఛత్రము, వాయిద్యములు, గరుడ ధ్వజము, దీపాహారతి (తిరువిళక్కి) ప్రసాదించాలని ప్రార్థించారు.నెయ్యితో చేసిన పాలు అన్నంతో పరమాన్నము సిద్ధం చేసి భగవంతునికి నివేదన చేశారు. ఇది 'మూడనేయ్ పెయ్దు'గా ప్రసిద్ధి చెందిన ఆచారమని అర్చకులు తెలిపారు. తిరుప్పావై మండపంలో మధ్యాహ్నం విశేష తిరువారాధన అనంతరం క్షీరాన్న పాయసం నివేదన, తీర్థప్రసాద గోష్టి, నీరాట్టోత్సవం నిర్వహించి ఉత్సవాలను ముగించారు. ఈ కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు



కాందూరి వేంకటాచార్యులు, పాతగుట్ట ఉప ప్రధాన అర్చకులు మాధవాచార్యులు ఆధ్వర్యంలో అర్చక స్వాములు నిర్వహించారు. ఆదివారం సెలవు దినం కావడంతో స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ధర్మ దర్శనానికి సుమారు మూడు గంటలు, వీఐపీ దర్శనానికి గంట సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.

## సాంకేతికతను దుర్వినియోగం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వానికి చెల్లించాల్సిన మొత్తాన్ని పూర్తిగా చెల్లించకుండా, సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ తక్కువ మొత్తాన్ని జమ చేసిన ఘటనలపై జిల్లా కలెక్టర్ హనుమంతరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రభుత్వ ఖజానాకు చెల్లించాల్సిన మొత్తాన్ని తగ్గించి జమ చేసిన అన్ని ఫైల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విషయంపై విచారణ చేపట్టేందుకు భువనగిరి ఆర్డీవో, చౌటుప్పల్ ఆర్డీవోలను విచారణ అధికారులుగా నియమించినట్లు పేర్కొన్నారు. డబ్బు రికవరీ , క్రిమినల్ కేసులు, పీడీ యాక్ట్ ల ను అక్రమార్కులపై నమోదు చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఈ వ్యవహారంలో ఎలాంటి ఉపేక్ష ఉండదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. బాధ్యుల నుంచి ప్రభుత్వానికి నష్టం జరిగిన మొత్తాన్ని పూర్తిగా రికవరీ చేయడమే కాకుండా, పీడీ యాక్ట్ అమలు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు.

## హెట్రో డ్రగ్స్అధినేత ఎంపీ పార్థసారథరెడ్డిని కలిసిన మంత్రి తుమ్మల ,ఎమ్మెల్యే

**సత్తుపల్లి జనవరి 11 ప్రభాతవార్త**

సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో నీ ఏం సూర్ మండలం కందుకూరు గ్రామంలోని హెట్రో డ్రగ్స్ అధినేత రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డినీ రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందులు ఆదివారంమర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పార్థసారథి రెడ్డి తండ్రి బండి శ్రీనివాస్ రెడ్డి (96) జన్మదిన సందర్భంగా ఆయన స్వగృహానికి వెళ్లి మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయానందములు తండ్రిని శాలువాలతోసన్మానించిజన్మదినశుభాకాంక్షలుతెలియజేశారు. అనంతరం మంత్రి తుమ్మలరాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డితో కొద్దిసేపు ముచ్చటించారు. ముందుగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కందుకూరు గ్రామంలోని తన రాజకీయ చిన్ననాటి చిరకాల మిత్రుడైన బండి గురునాథరెడ్డి స్వగృహానికి వెళ్లి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయనతో ఆయన ఆరోగ్య పరిస్థితులుయోగక్షేమాలుతదితర విషయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, డిసిసిబి మాజీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, మండల పార్టీ అధ్యక్షులు కాసర్ల చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణి, మాజీ సర్పంచ్ ఫైజుద్దీన్ తదితరులు ఉన్నారు.

## సంక్రాంతి వెళ్తున్నారా? జాగ్రత్త.. దొంగలు పడొచ్చు!

### ప్రజలకు ఇల్లందు సీఐ టి. సురేష్ కీలక సూచనలు

**ఇల్లందు, జనవరి 11, ప్రభాతవార్త:**

సంక్రాంతి పండుగ వేళ ప్రజలు తమ సొంత ఊర్లకు వెళ్లే క్రమంలో ఇళ్ల భద్రత విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఇల్లందు సర్కిల్ ఇన్ స్పెక్టర్ (సీఐ) టి. సురేష్ సూచించారు. పండుగ సెలవుల నేపథ్యంలో పట్టణాలు, గ్రామాల్లో ఇళ్లు ఖాళీగా ఉండటాన్ని ఆసరాగా చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల కోసం పలు భద్రతా సూచనలు చేశారు. విలువైవస్తువులు, ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేవారు తమ వద్ద ఉన్న విలువైన బంగారు నగలు, నగదును ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలి. వీలైనంత వరకు ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకోవడం వల్ల దొంగతనాలను అరికట్టవచ్చు. సమాచారం అందించండి మీ పరిసరాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. పొరుగువారి సాయం ఊరికి వెళ్లేటప్పుడు నమ్మకస్తులైన పొరుగువారికి సమాచారం ఇచ్చి, అప్పుడప్పుడు మీ ఇంటిని గమనిస్తూ ఉండమని కోరాలి. పోలీస్ నిఘా ఉధృతంపండుగ సీజన్‌లో చోరీల నివారణకు పోలీసు యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని సీఐ తెలిపారు. "పట్టణాలు, గ్రామాల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేశాం. తాళం వేసి ఉన్న ఇళ్లపై మా సిబ్బంది ప్రత్యేక నిఘా ఉంచుతారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తే నేరాలను పూర్తిగా అరికట్టవచ్చు" అని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

# నియోజకవర్గ అభివృద్ధియే నా ధ్యేయం

### నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి ..

### హర్షం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు



**హాలియా (నాగార్జునసాగర్) ప్రభాతవార్త జనవరి ॥** ప్రపంచ ప్రసిద్ధి చెందిన పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్థానిక ఎమ్మెల్యే అన్నారు,ఆదివారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పబ్లిక్ హెల్త్ మరియు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమంలో భాగంగా,పైలాన్ కాలనీ పిల్లర్ వద్ద నుంచి జెన్కో చిల్డ్రన్స్ పార్క్ వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగార్జునసాగర్ శాసనసభ్యులు జయవీర్ రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి,9వ వార్డు మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, ఓబీసీ నాయకులు జంగన్న,ఉంగరాల శ్రీను,మద్దాల భాను,సురేష్,పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి,రిబ్బన్ కట్ చేసి రోడ్లను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నందికొండ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు,ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు 40 ఫీట్ల వెడల్పు రోడ్ల వల్ల వ్యాపారు దారుణ దుకాణాలకు ఎలాంటి ఇబ్బందులు కలగదు అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని ఆయన పేర్కొన్నారు,నందికొండ మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసి,పర్యాటక కేంద్రంగా మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తానన్నారు ,వార్డులో డ్రైనేజీ,సిసి రోడ్లు విద్యుత్ సౌకర్యాల కొరత లేకుండా పట్టణంలో ఉన్న సమస్యలు పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేస్తామన్నారు,పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు,ముఖ్యంగా డ్యాం సందర్శనకు వచ్చే పర్యాటకులతో పాటు,స్థానిక పట్టణ ప్రజలు గుంతల రోడ్లతో పడుతున్న ఇబ్బందులను గమనించి నాణ్యమైన బీటీ రోడ్ల నిర్మిస్తున్నామన్నారు,రోడ్డు ప్రారంభోత్సవం సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వేణు ప్రాజెక్టు వివరాలను వెల్లడిస్తూ, ఈ రహదారిని అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దుతాం, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఈ రహదారిని 40 అడుగుల వెడల్పుతో నిర్మిస్తున్నాం అలాగే వర్షపు నీరు నిలవకుండా రోడ్డుకు ఇరువైపులా శాశ్వత డ్రైనేజీ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నాం,రాత్రి వేళల్లో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా, రహదారి మధ్యలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ వివరించారు నందికొండ పర్యాటక ప్రాంతం కావడంతో,ఇలాంటి విశాలమైన రోడ్లు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం వల్ల పట్టణానికి కొత్త శోభ రానుందని వెల్లడించారు,ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## చైనీస్ మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

**హుజూర్ నగర్ క్రైమ్ ,జనవరి11 ,ప్రభాతవార్త :**



ప్రజలకు హాని కలిగించే చైనీస్ మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకొనున్నట్లు ఎస్ ఐ బండి మోహన్ బాబు తెలిపారు . ఆదివారం పట్టణంలోని పతంగి లు విక్రయించే దుకాణాలను సిబ్బంది తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు . సంక్రాంతి పండుగ సంధర్భంగా పిల్లలు ఆడుకునే పతంగుల కు చైనీస్ మాంజా కట్టిన గాలి పటాలతో పక్షుల ప్రాణాల కు హాని కలుగుతుందని వాహనదారులు ప్రాణాలకే ప్రమాదా మని విక్రేతలకు అవగాహన కల్పించారు . తల్లిదండ్రులు పిల్లలకు గాలి పటాలు కొనేటప్పుడు చైనా మాంజ ఉన్న గాలిపటాలు కొనవద్దని కోరారు. వ్యాపారులు నిబంధనలు అతిక్రమించి చైనీస్ మాంజా విక్రయిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల్లో సిబ్బంది పాల్గొన్నారు

## వైభవంగా సెయింట్ జోసెఫ్ 1999, 2000 బ్యాచ్ రజతోత్సవ సమ్మేళనం

### ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న పూర్వ విద్యార్థులు



**హాలియా (నాగార్జునసాగర్) ప్రభాతవార్త జనవరి ॥** వెలకట్టలేని స్నేహాను బంధం నాడు పలకా బలపం పట్టిన చేతులు నేడు సమాజంలో వివిధ హోదాల్లో ఉన్నత శిఖరాలలో ఉన్న కానీ,చదువుకున్న బడిని,నేర్పిన గురువును, తోటి స్నేహితులను మాత్రం మరువలేదు, నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ 19992000 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థులు తమ సిల్వర్ జూబ్లీ 25 ఏళ్ల వేడుక ను ఆదివారం అత్యంత కోలాహలంగా జరుపుకున్నారు, ఈ ఆత్మీయ సమ్మేళనానికి వివిధ ప్రాంతాల నుంచి పూర్వ విద్యార్థులు తరలివచ్చారు, పాఠశాల గేటు లోపలికి అడుగు పెట్టగానే ఒకసారిగా అందరూ తమ చిన్ననాటి స్మృతుల్లోకి వెళ్ళిపోయారు,ఒకరినొకరు కౌగిలించుకుని, పేర్లు పెట్టి పిలుచుకుంటూ ఆత్మీయ పలకరింపులతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది,నువ్వు అప్పుడు ఇలా ఉండేవాడివి ఇప్పుడు గుర్తుపట్టలేనంతగా మారిపోయావు అంటూ ఒకరినొకరు ఆటపట్టించుకుంటూ చిన్నపిల్లలైపోయారు, అనంతరం వేదికపై ఉన్న ఆనాటి పాఠశాల ప్రిన్సిపల్ విజయ ప్రభావతి,మిగతా గురువుల నుంచి ఆశీనులను అందుకొని శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను,అందజేశారు,సుమారు పాతికేళ్ల తర్వాత కలిసిన ఈ ఆత్మీయ క్షణాలను ప్రతి ఒక్కరూ తమ ఫోన్లలో ఫోటోలుగా భద్రపరుచు కున్నారు.ఈ కార్యక్రమంలో 2000 సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థులు తమ కుటుంబాలతో సహా కలిసి పాల్గొని ఆటలు,పాటలతో ఈ కార్యక్రమాన్ని, విజయవంతం, చేశారు. పాల్గొనవారు, శ్రీను, రాజేష్, నాగు, ముబిన్.డి శ్రీనివాస్,నాగేందర్,టి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 11, ప్రభాత వార్త:**



హుజూర్‌నగర్ పట్టణం లోని వివేకవర్ధిని జూనియర్, డిగ్రీ కళా శాల లో 2000 2005 బ్యాచ్ లో విద్యను అభ్యసించిన నాటి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం స్థానిక స్వర్ణ వేదిక ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా జరిగిం ది. కళాశాలలో ఇంటర్ సైన్స్ గ్రూప్ చదివి న ఆనాటి విద్యా ర్థులంతా 24 ఏళ్ల తర్వాత ఒకే చోట కలిసి ఒకరినొకరు ఆత్మీ యం గా పలకరించుకొని తమ చదువుకున్న కాలం లో మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం తోపాటు తమకు చదువు నేర్పి న గురువులను ఘనంగా పూల మాలలు శాలువాలతో సత్క రించారు. అనంతరం సాంస్క ృతి క కార్య క్రమాల్లో ఉత్సా హంగా ఆడి పాడి సందడి చేశారు. ఈ కార్య క్రమంలో విద్యాబోధన చేసి న ఉపాధ్యాయ బృందం మధిర ప్రతాపరెడ్డి, మంచికంటి సత్య నారాయణ, బెల్లంకొండ ప్రసాద్, షేక్ నాగుల్ మీరా, సిరికొండ శ్రీనివాస్, రాగం గురవయ్య మ ద్దూరి వెంకటరెడ్డి, ఖాశీం, రమ ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వ ర్లు, పూర్వ విద్యార్థులు పాల్గొ న్నారు.

## మాజీ ఎంపీపీ ఎడవెల్లి రంగ సాయి రెడ్డికి ఘన నివాళి

**నిడమనూరు ప్రభాతవార్త జనవరి 11**



మండలంలోని తుమ్మడం గ్రామంలో ఆదివారం మాజీ ఎంపీపీ ఎడవల్లి రంగ సాయి రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, హాలియా మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మే రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగారెడ్డి, నరేందర్ రెడ్డి, వెంకట్ రాహుల్ రెడ్డి ఎడవల్లి వల్లబ్ రెడ్డి, బైరెడ్డి వల్లభ రెడ్డి,గోవిందరెడ్డి,పోలె డేవిడ్, పోలె రవి సర్పంచులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**చింతలపాలెం (ప్రభాతవార్త) డిసెంబర్ 11 :**

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఎస్ఐ సందీప్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో ఈగల్స్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను వెలికి తీసేందుకు ఇటువంటి టోర్నమెంట్లు ఉపయోగపడతాయన్నారు. అదే విధంగా యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని తల్లిదండ్రులు కూడా వారిని ప్రోత్సహించాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామకోటి రెడ్డి, మాజీ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోర్తాల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్ర రెడ్డి, పీక్ల నాయక్ తండా సర్పంచ్ సైదులు, సిపిఐ నాయకులు నారాయణరెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు బాలచంద్రుడు, బ్రహ్మం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## పూలమ్మ మృతి పట్ల సంతాపం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 11**



నార్కెట్ పల్లి పట్టణ కేంద్రానికి చెందిన పెరుమాండ్ల పూలమ్మ ఆదివారం అకాల మరణం చెందారు. ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్, సీనియర్ నాయకులు పాల్వాయి భాస్కరరావు, వార్డు సభ్యులు వడ్డే గోని రామలింగం ఆమె మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వీరి వెంట నాయకులు నోముల రాజు, బొల్లెద్దు రామలింగం, నీలం శివరాం ఉన్నారు.

# విద్యార్థులకు అల్పాహారం

**నడిగూడెం, జనవరి 11, ప్రభాతవార్త :** పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధనకు గాను ప్రత్యేక తరగతులను ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం నవంబర్ నుండే ప్రత్యేక తరగతులను ప్రారంభించారు. ఉదయం గంటసేపు సాయంత్రం పాఠశాల సమయం పూర్తి అయిన తర్వాత మరో గంట సేపు ప్రత్యేక తరగతులను సబ్జెక్టుల వారీగా నిర్వహిస్తున్నారు. విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేసేందుకు గాను ప్రత్యేక తరగతులను కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు సాయంత్రం 6 గంటల వరకు ఉండాలి అంటే ఆకలితో ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వము అల్పాహారం నిమిత్తం నిధులు విడుదల చేసింది. ఫిబ్రవరి 16 నుంచి మార్చి 10 వరకు సాయంత్ర సమయంలో అల్పాహారం అందించేందుకు గాను పదవ తరగతి విద్యార్థులకు రూ.10,80,615 విడుదల చేశారు. జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో, మోడల్ స్కూల్స్ 170 ఉన్నాయి. వీటిల్లో పదవ తరగతి విద్యార్థులు 3,539 మంది చదువుతున్నారు. నవంబర్, డిసెంబర్ మాసాల్లో కేవలము ఒక పూట మాత్రమే సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులను నిర్వహించారు. జనవరి ఒకటి నుంచి రెండు పూటలా ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నందున అల్పాహారం అందించే నిమిత్తము ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. కొన్ని పాఠశాలల్లో నవంబర్ నుండే దాతలు ముందుకు వచ్చి సహకారం అందించడంతో అల్పాహారాన్ని అందిస్తున్నారు. గత సంవత్సరం 38 రోజులకు అల్పాహారం అందించేందుకు నిధులు మంజూరు చేయగా ఈ సంవత్సరము తగ్గించారు. ఒక్కొక్క విద్యార్థికి అల్పాహారం కింద రోజు రూ. 15 ఖర్చు చేయనున్నారు. ఈ నిధులతో పోషక విలువలతో కూడిన అల్పాహారము విద్యార్థులకు అందించనున్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులంతా ప్రత్యేక తరగతులకు హాజరుకావాలని విద్యాశాఖ అధికారులు కోరారు.

# భవనాల నిర్మాణానికి నిధులు విడుదల

**నడిగూడెం, జనవరి 11, ప్రభాత వార్త:** గ్రామాల్లో మహిళా సమాఖ్య పక్కా భవనాల నిర్మాణానికి ప్రభుత్వము నిధులు విడుదల చేసింది. మొదట విడతగా జిల్లాలో 175 మహిళా సమాఖ్యలకు భవనాలు మంజూరు చేశారు. ఒక్కొక్క భవన నిర్మాణానికి 10 లక్షలు విడుదల చేశారు. 175 భవనాలకు రూ. 1.75 కోట్లు మంజూరయ్యాయి. సంక్రాంతి అనంతరం భవనాల నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. జిల్లాలో 486 గ్రామపంచాయతీలు ఉన్నాయి. జిల్లావ్యాప్తంగా 16,809 స్వయం సహాయక సంఘాలు 579 గ్రామ సమాఖ్యలు ఉన్నాయి. మొత్తంగా 1,69,976 మంది సభ్యులు ఉన్నారు. ఈ భవనాలను మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథక నిధులతో నిర్మించనున్నారు. ఈ నిధుల్లో మెటీరియల్ కాంపోనెంట్ డబ్బులు పోగా మిగిలినవి కూలీలతో పనులు చేయించనున్నారు. ఒక్కొక్క భవనాన్ని 200 చదరపు గజాల్లో నిర్మిస్తారు. 500 చదరపు అడుగుల్లో పెద్ద హాలు నిర్మించేలా ప్లాన్ చేస్తున్నారు. తుంగతుర్తి మండలంలో 5, తిరుమలగిరి మండలంలో 13, నూతనకల్ మండలంలో 14, నాగారం మండలంలో 8, మద్దిరాల మండలంలో ఐదు, జాజిరెడ్డిగూడెం మండలంలో 8, సూర్యాపేట మండలంలో 18, పెన్ పహాడ్ మండలంలో 28, అనంతగిరి మండలంలో ఐదు, గరిడేపల్లి మండలంలో 20, హుజూర్నగర్ మండలంలో మూడు, కోదాడ మండలంలో ఆరు, మేళ్లచెరువు మండలంలో ఆరు, ఆత్మకూర్ ఎస్ మండలంలో 22, చివేముల మండలంలో 14 మహిళా సమైక్యలకు పక్కా భవనాలు మంజూరు చేశారు. సొంత భవనాలు లేక ఇబ్బందులు పడుతున్న మహిళా సమాఖ్యల సభ్యుల ఇబ్బందులు త్వరలోనే తీరనున్నాయి.

# అసమర్థను కప్పి పుచ్చుకోవడానికే ప్రతిపక్షాలపై విమర్శలు..

**గ్రీన్ ట్రిబ్యునల్ బాధితుల విషయంలో ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరి**

**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్..**



**కోదాడ, జనవరి 11, ప్రభాతవార్త:** చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ పేరు మీద కోదాడ చెరువు కట్ట పరిసర ప్రాంతాల్లో నివసించే 372 పేద కుటుంబాలకు గత 15 రోజుల క్రితం నోటీసులు వచ్చిన విషయం తెలిసిందేనని, ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షాలపై విమర్శలకు దిగుతుందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదివారం ఒక పత్రికా ప్రకటనలో విమర్శించారు. నోటీసులు వచ్చి 15 రోజులు గడుస్తున్నా స్థానిక ఎమ్మెల్యే హైదరాబాద్, బెంగళూరులో విశ్రాంతి తీసుకుంటున్నారే కానీ ఇక్కడ భయభ్రాంతులకు గురవుతూ, ఆందోళన చెందుతున్న బాధిత కుటుంబాలను కనీసం పరామర్శించడానికి తీరిక దొరకలేదు.ప్రతిపక్ష పార్టీగా బాధ్యతాయుతంగా మేము స్పందిస్తే కానీ ఎమ్మెల్యేకు ఈ విషయం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఒక ప్రతిపక్ష పార్టీగా ప్రజలకి అండగా ఉండాలని ఉద్దేశంతో వారిలో భరోసా నింపాలని ఆ కుటుంబాలను స్వయంగా కలిసి ధైర్యాన్నిస్తుంటే మా మీద స్థానిక ఎమ్మెల్యే విమర్శలు దిగడం విడ్డూరంగా ఉందన్నారు. బోడ గుండు కి బొటన వేలుకు పొంతన పెట్టినట్టు కోర్టు నుండి నోటీసులు వస్తే అదేదో బీఆర్ఎస్ పార్టీ ఇచ్చినట్టు మైకులు పట్టుకుని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న ఎమ్మెల్యే గారికి ఇన్ని రోజులు పాలన మీదనే అవగాహన లేదనుకున్నాం, కానీ న్యాయవ్యవస్థ మీద కూడా అవగాహన లేదని ఇప్పుడు అర్థమవుతుందన్నారు. కోదాడ పట్టణ చెరువు విషయంలో చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ సుమోటోగా కేసును స్వీకరించిందని, ఆట్టి కేసుకు సంబంధించిన నోటీసులని ప్రభుత్వాధికారులైన రెవిన్యూ అధికారులు బాధితులకు అందజేశారని గుర్తు చేశారు.ఎమ్మెల్యే గారు గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే చెన్నై కోర్టులో ఎవరు కేసు వేయలేదని, అలాగే ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో కూడా బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేదని, అలాంటి దానికి ప్రతిపక్షాలకు సంబంధం ఉండదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రెవిన్యూ అధికారుల చేత మేము నోటీసులు ఇపిచ్చామని మీరు భావిస్తే అది మీ అసమర్థతనా, మా సమర్థతనా అని ఎమ్మెల్యే ఆలోచించుకోవాలన్నారు. అధికారంలో ఉండి నియోజకవర్గ సమస్యలు పట్టించుకోకుండా, నియోజకవర్గ ప్రజలు బాధలు వినకుండా, నోటీసులు ఎప్పుడు వచ్చాయో, ఎక్కడి నుంచి వచ్చాయో, ఎవరు ఇచ్చారు తెలవకుండా ఒక బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిగా కనీసం అవగాహన లేకుండా మాట్లాడడం సమంజసం కాదన్నారు. హైదరాబాద్, బెంగళూరులో విశ్రాంతి తీసుకోవడానికి కోదాడ నియోజకవర్గ ప్రజలు ఓట్లేసి గెలిపించలేదనే విషయాన్ని ఎమ్మెల్యే గుర్తుంచుకోవాలని, అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షాలపై విరుచుకుపడడం సమంజసం కాదని, ఆందోళన చెందుతున్న కుటుంబాలకు సరైన రీతిలో న్యాయం చేస్తే బాగుంటుందని ఆయన ఎమ్మెల్యే కి సూచించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ లో జరుగుతున్న ఈ కేసు విషయంలో కోదాడ రెవిన్యూ అధికారులు బాధితుల పక్షాన వేసిన సమాధానాను బహిర్గతం చేయాలని అప్పుడు ఈ విషయంలో ఎవరు దాగుడు మూతలు ఆడుతాన్నారనే విషయం బయటకి వస్తుందన్నారు.

# ఘనంగా కూడార్రై ఉత్సవం

**నడిగూడెం, జనవరి 11, ప్రభాతవార్త**



:ధనుర్మాస వేడుకల్లో భాగంగా స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ఆదివారం కుడార్రై ఉత్సవం అత్యంత ఘనంగా భక్తశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సవంలో పాల్గొని గోదాదేవి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. పాయసాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు కుడార్రై ఉత్సవ ప్రాధాన్యతను తెలియజేశారు. అదేవిధంగా రత్నవరం, సిరిపురం, వేణుగోపాలపురం తదితర గ్రామాలలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయాలలో

కుడార్రై ఉత్సవాలు ఘనంగా జరిగాయి.




## విద్యార్థులకు అభ్యాస దీపికలు

**నడిగూడెం, జనవరి 11, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం లాంగ్వేజ్ సబ్జెక్టులకు సంబంధించి అభ్యాస దీపికలను అందజేశారు. మెరుగైన ఫలితాలు సాధించే దిశగా విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వము చర్యలు చేపట్టింది. ఒకవైపు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూనే మరోవైపు లాంగ్వేజ్ అభ్యాస దీపికలను కూడా అందిస్తున్నారు. 2021 విద్యా సంవత్సరం నుంచి ఆప్షనల్స్ సబ్జెక్టులు గణితము, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రం అభ్యాస దీపికలను అందజేస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం లాంగ్వేజ్ సబ్జెక్టులు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ అభ్యాస దీపికలను కూడా పంపిణీ చేశారు. ఎస్ సి ఆర్ టి రూపొందించగా ప్రభుత్వ పాఠ్యపుస్తకాల విభాగము ముద్రించి ఆయా జిల్లాలకు సరఫరా చేయగా అక్కడి నుండి మండలాలకు అందజేశారు. సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్ 170 ఉన్నాయి. వీటిల్లో 3,539 మంది విద్యార్థులు పదవ తరగతి చదువుతున్నారు. వీరందరికీ లాంగ్వేజ్ అభ్యాస దీపికలను అందజేస్తున్నారు. ఈ అభ్యాస దీపికలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు వార్షిక పరీక్షలు మంచిగా రాసి మెరుగైన ఫలితాలను సాధించాలని విద్యాశాఖ అధికారులు కోరారు.

## పచ్చని పైరును దున్ని నాశనం చేశారని రైతుల గోస.

**ఆర్ఐ ఫీల్డ్ రిపోర్ట్ ను ఎమ్మార్వో మార్చారని ఆరోపణ**



**కోదాడ, జనవరి 11, ప్రభాతవార్త :** వారసత్వంగా వచ్చిన తమ పొలంలో సాగు చేసిన పచ్చని పైరును రాత్రికి రాత్రే దున్ని నాశనం చేశారని మున్సిపల్ పరిధిలోని శ్రీరంగాపురానికి చెందిన రైతులు మల్లు బిక్షమా రెడ్డి, వెంకటరెడ్డిలు కుటుంబ సభ్యులతో కలిసి పురుగుమందు డబ్బాలతో పొలం వద్ద ఆదివారం ఆందోళనకు దిగారు. వారసత్వంగా వచ్చిన తమ భూమిని మల్లు వీరారెడ్డి కుమారులు మల్లు వెంకటరెడ్డి, సైదిరెడ్డి,ఏసి రెడ్డిలు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. గత కొంతకాలంగా ఈ వివాదం జరుగుతుందని ఇదే విషయాన్ని కోదాడ ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇటీవల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సర్వే చేసి ఆ 30 కుంటల భూమి తమదే అని రిపోర్టు కూడా ఇచ్చారన్నారు. కాగా కొందరి ఒత్తిడి, ప్రలోభాలకు లొంగి ఎమ్మార్వో ఆర్ఐ రాసిన రిపోర్టును మార్చి ఈ భూమి తమకు చెందకుండా నివేదికల రూపొందించారని కన్నీరు మున్నీరయ్యారు. ఈ విషయం కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేశానన్నారు. ఇటీవల కాలంలో తమపై దాడులు కూడా జరగడంతో పోలీసులకు మరణ వాంగ్మూలం తో కూడా ఆశ్రయించామని, అయినప్పటికీ పోలీసు అధికారులు సైతం తమకు న్యాయం చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. తమపై దాడి చేసి ఆక్రమించుకోవాలని చూస్తున్న వారిపై అధికారులు నాయకుల ఒత్తిడితో ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని వాపోయారు. భూ రికార్డుల ప్రకారం గతంలో వారి బాగా పంపిణీ వచ్చిన భూమి ఎన్ఎస్పీ కాల్వ కింద పోయిందని, వీరు అదే పోయిన భూమిని అధికారులకు ముడుపులు అప్పగించి రికార్డు లోకి ఎక్కించుకుని తమ భూమి పైకి దౌర్జన్యంగా వస్తున్నారని, కలెక్టర్ జోక్యం చూసుకొని విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో కుటుంబ సభ్యులతో కలిసి కోదాడ ఎమ్మార్వో కార్యాలయం ముందు పురుగుమందు దాగి ఆత్మహత్యలు చేసుకోవడం తప్ప మరో దారి లేదని వాపోయారు.

## లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు ఉద్యమిస్తాం

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు: తుమ్మల వీరారెడ్డి



హాలియా ప్రభాతవార్త జనవరి 11

నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎందరో ప్రాణ త్యాగాలు చేసి సాధించిన కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్లు తీసుకొచ్చిందని లేబర్ కోడ్స్ రద్దయ్యే వరకు ఉద్యమిస్తామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి హెచ్చరించారుహాలియాలో సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న మూడో రోజు జీపు జాత కు ముఖ్యఅతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పదకొండున్నర సంవత్సరాల పాలనలో నరేంద్ర మోడీ 16 లక్షల కోట్ల రాయితీలు ఇచ్చిందని అనునిత్యం కష్టం చేసుకునే కార్మికులకు మాత్రం శ్రమదోపిడి చేసే చట్టాలను తీసుకొచ్చిందన్నారు గ్రామీణ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేయటం కోసమే వికసిక్ భారతి జి రామ్ జీ చట్టాన్ని తీసుకొచ్చిందని దీనిలో రాష్ట్రాల వాటాదనాన్ని 40 శాతానికి పెంచి ఏకచత్రాధిపత్యంగా మోడీ పాలన కొనసాగిస్తుందన్నారు ఉపాధి హామీకి సగానికి పైగా నిధులు తగ్గించిందని తద్వారా ఉపాధి కార్మికులకు ఉపాధి కరువై నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా జాతీయ విత్తన బిల్లు తెచ్చిందనీ దీనివలన రైతులకు నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు 2025 విద్యుత్ సవరణ చట్టం వలన పేదలపై విద్యుత్ భారం పడుతుందన్నారు మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం ప్రైవేట్ పరం చేసే విధంగా కుట్రలు చేస్తూ కార్పొరేట్లకు కొమ్ము కాస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు జనవరి 19న నల్లగొండలో జరిగే బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాస్ రెడ్డి సిఐటియు జిల్లా నాయకులు ఎస్కే బషీర్ రేబెల్లి వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జటావత్త రవి నాయక్ కట్నం వెంకటయ్య సయ్యద్ హుస్సేన్ ఏసోబు చిరంజీవి పొదిల వెంకన్న తదితరులున్నారు

## సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**1999, 2000 పదవ తరగతి విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు**

హాలియా (నాగార్జునసాగర్) జనవరి 11నాగార్జునసాగర్



హిల్ కాలనీ సెయింట్ జోసెఫ్ హై స్కూల్ 19992000 సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. తాము చదువుకునే రోజుల్లో విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు, ఇతర సిబ్బందినీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 2000 సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థులు తమ కుటుంబాలతో సహా కలిసి పాల్గొని ఆటలు, పాటలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వడ్డే ఓబన్న సేవలు చిరస్మరణీయం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

: సామాజిక న్యాయం, ధైర్య సాహసాలకు ప్రతీకగా నిలిచిన వీర యోధుడు వడ్డే ఓబన్న సేవలు చిరస్మరణీయమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ , రెవెన్యూ అదనపు కలెక్టర్ఎ. భాస్కర్ రావు అన్నారు.ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ, వడ్డే ఓబన్న అణగారిన వర్గాల హక్కులు, గౌరవం కోసం పోరాడిన మహానీయుడని పేర్కొన్నారు. సామాజిక అసమానతలపై ఆయన చేసిన పోరాటాలు నేటి సమాజానికి దిశానిర్దేశకమని అన్నారు. ధైర్యం, త్యాగం, న్యాయపోరాటమే ఆయన జీవన సందేశమని వివరించారు.ఈ వేడుకల్లో జిల్లా అధికారులు, బీసీ కుల సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొని వడ్డే ఓబన్నకు నివాళులు అర్పించారు.



## వల్లెం పాండ్రమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన బుసిరెడ్డి

పెద్దవూర జనవరి 11 ప్రభాత వాపెద్దవూర



మండలం,సంగారం గ్రామ వాస్తవ్యులు అయినటువంటి వల్లెం బక్కారెడ్డి భార్య వల్లెం పాండ్రమ్మ భౌతిక దేహాన్ని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగా రెడ్డి సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు. తదనంతరం వారి కుమారులు వెంకటరెడ్డి, శేఖర్ రెడ్డి, లనుపరామర్శించారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో సంగారం సర్పంచ్ ఈసం రమేష్, ఉప సర్పంచ్ ఇంద్రకంటి సైదయ్య, ఇరుమాది రవీందర్ రెడ్డి, సంజీవ రెడ్డి, కున్ రెడ్డి లింగారెడ్డి, కర్నాటి వినోద్ కుమార్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ పూర వెంకన్న, అంజిరెడ్డి, జాన్ రెడ్డి,సతీష్,చిన్ని,శంకర్, ఆంజనేయులు,బద్రి మొగలయ్య, నాగయ్య ముదిరాజ్, సంగారం,పెద్దవూర మండల కేంద్ర వాస్తవ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ

నూతనకల్.. జనవరి 11 ప్రభాతవార్త..

. మండల పరిధిలోని మాచనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వీరబోయిన వెంకన్న తల్లి అనసూర్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది ఆదివారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆర్థిక సహాయం కింద ఐదు వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో జన్నారెడ్డి వివేక్ రెడ్డి గుగులోత్ కృష్ణ నాయక్ పాండవుల లింగన్న బానోత్ శీను పాల్వాయి నాగరాజు పసుల అశోక్ యాదవ్ కట్ల మల్లారెడ్డి ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్ ఉప్పుల పాపయ్య గుగులోత్ రవి రామచంద్రు బంటు బద్రి తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టు కెప్టెన్గా తగుళ్ల కార్తీక్

హాలియా, ప్రభాతవార్త, జనవరి 11:



జాతీయస్థాయి అండర్ 19 కబడ్డీ పోటీలకు అనుముల గ్రామానికి చెందిన తగుళ్ల కార్తీక్ తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టు కెప్టెన్ గా ఎంపికయ్యాడు. ఈనెల 12 నుండి 16 వరకు హర్యానా రాష్ట్రంలోని పానిపట్ జిల్లాలో జరిగే అండర్ 19 జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. గత నెల డిసెంబర్ నెలలో వరంగల్లో జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా తరఫున ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు కెప్టెన్ గా ఎంపికయ్యాడు. విద్యార్థి ఎంపిక పట్ల అనుముల స్పోర్ట్స్ క్లబ్ కబడ్డీ కోచ్ కాకునూరి రాము, పిల్లి నరేష్, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ చెన్నుపాటి డొమినిక్, పిడి వెంకటరామిరెడ్డి, రీ.రమేష్ గౌడ్, అనుముల గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు.




## లింగ బలిజ సంఘం జిల్లా అధ్యక్షునిగా సోమరాజ్

తిరుమలగిరి జనవరి 11 ప్రభాతవార్త



వీర శివ లింగాయత్ లింగ బలిజ సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా అరాణి సోమరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు రాష్ట్ర అధ్యక్షులు జి దినేష్ పటేల్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు అధ్యక్షునిగా నియమించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైనందుకు ఆయన మాట్లాడుతూ లింగ బలిజ సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. గౌరవాధ్యక్షులుగా సంకరిశెట్టి చంద్రశేఖర్ జనరల్ సెక్రెటరీగా దర్శన్ శెట్టి శ్రీనివాస్ కోశాధికారిగా స్వాతి సోమేశ్వర్ ఉపాధ్యక్షులుగా సుంకరి ప్రసాద్ వీరిని నియమించారు నియమించినందుకు రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ అంజయ్య ఎం అంజయ్య జి నందయ్య కిరణ్ వినయ్ రాజేందర్ సోమరాజ్ రవి నాగరాజ్ కోటి సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## హరిదాసు వేషంలో సామాజిక చైతన్యం



మోతె జనవరి 12 ప్రభాతవార్త.

.జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు-2026లో భాగంగా మద్దిరాల మండలం గోరంట్ల జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజికవేత్త రాచకొండ ప్రభాకర్ హరిదాసు వేషధారణలో మండలంలోని మామిళ్లగూడెం వారంతాపు సంత లో వినూత్న అవగాహన కార్యక్రమం చేపట్టారు. గ్రామాల్లో వీధుల వెంట తిరుగుతూ హరినామ సంకీర్తనలు చేస్తూ గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలు, రోడ్డు భద్రత ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తున్నారు. ఫ్లెక్సీలు, కరపత్రాలు, మైక్ సెట్ ద్వారా అవగాహన కల్పిస్తున్నారు.

## మాజీ సర్పంచ్ చామకూరి పెద్ద లింగారెడ్డి భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన బుసిరెడ్డి

పెద్దవూర జనవరి 11 ప్రభాతవార్తనుముల



మండలం,హాలియ మున్సిపాలిటీ పరిధి నందు బట్టు గూడెం వాస్తవ్యులు అయినటువంటి మాజీ సర్పంచ్ చామకూరి పెద్ద లింగారెడ్డి భౌతిక దేహాన్ని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో పంగవానికుంట ఉప సర్పంచ్ వంగాల భాస్కర్ రెడ్డి, శ్రీరాంపల్లి ఉప సర్పంచ్ గజ్జల శివారెడ్డి,తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, కొత్తపల్లి ఫ్యాక్స్ మాజీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సొసైటీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి,షేక్ ముస్తాఫ,చామల మధుసూదన్ రెడ్డి,గాలి లింగారెడ్డి,బిపిఆర్ వైడిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్, అనుముల కోటేష్,షేక్ అబ్దుల్ కరీం, బట్టుగూడెం గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం

**చండూరు, జనవరి11, ప్రభాతవార్త:**

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 20 మంది లబ్దిదారులకు రూ.6,29,500 విలువగల చెక్కులను ఆదివారం స్థానిక రహదారి బంగ్లా దగ్గర మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలపాటి వరమని అన్నారు. లబ్దిదారులు గుంటి వెంకటేశంకు రూ.60వేలు, గుంటి వెంకటేశంకు రూ.10,500, సాయం రాములు రూ.12,500, పేర్ల గురుస్వామికి రూ.18వేలు, పందుల రామకృష్ణకు రూ.29వేలు, పగిలి చంద్రయ్యకు రూ. 37వేలు, దొమ్మటి శివాని 15,500, మద్దోజు యశోదకు రూ.28వేలు, దోమల వరలక్ష్మి ్మకి రూ.19వేలు, సంగేపు ముత్తయ్యకు రూ.29,500, మొగుదాల్ల మల్లమ్మకు రూ. 55వేలు, మోగుదాల్ల భవానికి రూ. 37వేలు, చీ దెళ్ల ఆంజనేయులుకు రూ.48వేలు, ఈడుకోజు విజయలక్ష్మి ్మ చారికి రూ.20వేలు, పనస శివరామకృష్ణకు రూ.23వేలు, ఈడ చిన్న నరసింహా లక్ష ్మయ్యకు 30వేలు, సామ సైదిరెడ్డికి రూ.17,500, సామ



సైదిరెడ్డి రూ.60వేలు, సామ సైదిరెడ్డికి రూ.20వేలు, చెలిమెళ్ళ మల్లయ్య రూ.60వేలు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకోజు బ్రహ్మం, కల్లెట్ల మారయ్య, కారింగు రామ్మూర్తి, భూతరాజు దశరథ, బెల్లకొండ శేఖర్, పన్నాల లింగయ్య, ఇరిగి వెంకటేశం, బొమ్మగాని, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుగండ్లపల్లిలో సీఐటీయూ గ్రామ సమన్వయ కమిటీ ఎన్నిక

**మర్రిగూడ జనవరి 11 ప్రభాతవా**

క్రేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై తీవ్ర విమర్శలు మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి గ్రామంలో ఆదివారం రోజున కేంద్ర బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సీఐటీయూ (ది।గిగీ) గ్రామ సమన్వయ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఎర్పుల యాదయ్య మాట్లాడుతూ, గత 11 సంవత్సరాలుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తూ, రాష్ట్రాల హక్కులను హరిస్తూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా చట్టాలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ప్రజా సంక్షేమం పేరుతో మభ్యపెడుతూనే కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. లేబర్ కోడ్లతో కార్మికులకు నష్టం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం ద్వారా కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. ఈ విధానాల వల్ల కనీస వేతనాలు కూడా లభించని పరిస్థితి ఏర్పడిందని, కార్మికులు తీవ్ర ఆందోళనకు



గురవుతున్నారని తెలిపారు. ఉపాధి హామీ చట్టంలో మార్పులు అన్యాయం వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రకారం వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 100 రోజుల పని కల్పించాల్సి ఉందని గుర్తు చేశారు. ప్రస్తుతం రోజుకు రూ.307 వేతనం చెల్లించాల్సి ఉండగా, ఈ పథకానికి 90 శాతం కేంద్ర ప్రభుత్వం, 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించాలనే నిబంధనను మార్చి, కేంద్రం 60 శాతం - రాష్ట్రాలు 40 శాతం భరించాలనే కొత్త విధానం తీసుకురావడం అన్యాయమని అన్నారు. అలాగే ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి "వికసిత్ భారత్ రాజ్" వంటి కొత్త చట్టాలను తీసుకురావడం కార్మికులు, వ్యవసాయ కూలీలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు. రైతులపై కార్పొరేట్ నియంత్రణకు వ్యతిరేకం రైతులకు కార్పొరేట్ సంస్థల ద్వారానే విత్తనాలు సరఫరా చేయాలనే విధానం తీసుకురావడం సరికాదని, నిర్ణీత ధరలకే రైతులు విత్తనాలు కొనాల్సిన పరిస్థితి కల్పించడం రైతాంగాన్ని బానిసలుగా మార్చే ప్రయత్నమని విమర్శించారు. అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత అవసరం అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని, వలసలను నివారించే విధానాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. జనవరి 19న నల్లగొండకు తరలిరావాలని పిలుపు విద్యుత్ సవరణ బిల్లుల రద్దు కోసం జరుగుతున్న దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా జనవరి 19న నల్లగొండలో నిర్వహించే ముగింపు సభకు ప్రజలు వేలాదిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జాజాల అనిత, తాటిచెట్టి శ్రీదేవి, మాడుగుల పద్మ, ఐతపాక జంగయ్య, కలకొండ సుజాత, పూలే అంజమ్మతో పాటు వ్యవసాయ కూలీలు, రైతులు పగడాల మల్లమ్మ, ఐతపాక లచ్చయ్య, లచ్చువమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల క్యాలెండర్ ఆవిష్కరణ



**మునగాల ,జనవరి 11, ప్రభాతవార్త :**

భవన నిర్మాణ కార్మికుల నూతన క్యాలెండర్ ఆవిష్కరణను మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు గంట వెంకటేశ్వర్లు, కోల ఆంజనేయులు మాట్లాడుతూ 2026 సంవత్సరంలో జిల్లాలోని నిర్మాణ రంగ కార్మికులు ఐక్యంగా పనిచేసుకోవాలన్నారు. కార్మిక వ్యతిరేక విధానాల కారణంగా జిల్లాలో అనేక పెండింగ్ క్లైములు సమస్యల పరిష్కారానికి నోచుకోకుండా పేరుకు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ క్లైములకు నిధులు విడుదల చేసి, కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి అల్లి నాగరాజు, చిలువేరు రాంబాబు, అనపర్తి రాంబాబు, బాల ఉపేందర్, మునుకుంట నాగయ్య, కోట సైదిరెడ్డి, కోల చంద్రరావుతో పాటు మహిళా కార్మికులు కోల స్రవంతి, బెల్లి మణమ్మ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కలిసిన చొప్పరి వారి గూడెం సర్పంచ్



**చండూరు రూరల్, జనవరి11, ప్రభాతవార్త:**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఆదివారం చొప్పరివారి గూడెం గ్రామ సర్పంచ్ జాల వెంకన్న యాదవ్ దంపతులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. సర్పంచ్ ఎన్నికల్లోఏకగ్రీవంగా ఎన్నికైనందుకు వారిని ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. సర్పంచ్ వెంకన్న యాదవ్ మాట్లాడుతూ తమ గ్రామానికి అభివృద్ధి పనులు మంజూరు చేయాలని, వెనుకబడిన తమ గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కావలి ఆంజనేయులు, ధోని పాముల కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి స్వామి పాల్గొన్నారు.

## కార్యకర్త మృతి పట్ల సంతాపం

**చెన్నారావుపేట జనవరి 11 ప్రభాతవార్త**

మండలంలోని పత్తి నాయక్ తండ గ్రామ శివారు భోజ్య తండాలో కాంగ్రెస్ కార్యకర్త మృతి పట్ల ఆ పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు తండాకు చెందిన జాటోతు నర్సింహ ఆదివారం మృతి చెందారు విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ వారి స్వ గృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు..




## కరుణాకర్ గౌడ్‌ను సన్మానించి గ్రామస్తులు



**చండూరు రూరల్, జనవరి11, ప్రభాతవార్త:**

చండూరు మండల పరిధిలోని నూతనంగా ఎన్నికైన కొండాపురం గ్రామ సర్పంచ్ గిరి కరుణాకర్ గౌడ్‌ను నేర్మట గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొండాపురం సర్పంచ్ కరుణాకర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఎల్లప్పుడు ప్రజల కొరకు, ప్రజల వెన్నంటే ఉంటూ గ్రామ అభివృద్ధికి దోహద పడతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, కొండాపురం మాజీ ఉప సర్పంచ్ గిరి లింగస్వామి, గిరి శివ, నేర్మటవార్డు సభ్యులు జెర్రిపోతుల ధనంజయ, బురకల రాజ్ కుమార్, గ్రామస్తులు నాగిళ్ల లక్ష ్మయ్య, బురుకల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ...



**చండూరు, జనవరి11, ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి ఆదివారం అకస్మికంగా తనిఖీ చేశారు. మున్సిపాలిటీలో మొత్తం 10వార్డులు ఉండగా, 20 పోలింగ్ స్టేషన్లు ప్రతిపాదించబడినట్లు తెలిపారు. ఇప్పటివరకు 128 అభ్యంతరాలు అందినట్లు గమనించి, అవి ఏ విధంగా పరిష్కరించబడతాయో అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అభ్యంతరాలు తెలిపిన వారిని పరిగణలోకి తీసుకుని, వాటిని నిర్దిష్ట ప్రొఫార్మాలో నమోదు చేయడం అవసరమని తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో చేపట్టవలసిన కార్యాచరణ లక్ష్యాలను సమర్థవంతంగా పూర్తి చేయాలని సమావేశంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ కమిషనర్ ఎల్ మల్లేశం, వార్డు అధికారులు, మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అకమ్రంగా తరలిస్తున్న లేగదూడల వాహనం పట్టివేత

**కొండమల్లేపల్లి, జనవరి11, ప్రభాతవార్త:**



కొండమల్లేపల్లిలో అక్రమంగా లేగదూడలను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కొండమల్లేపల్లిలో హైదరాబాద్ రోడ్ వైపు వెళ్తున్న అశోక్ లేలాండ్ వాహనంను చెక్ చేయగా అందులో 5 మగ దూడలు, 2 ఆడ దూడలు కనిపించాయని, వాటికి నీరు, ఆహారం పెట్టకుండా ఒకదానిమీద ఒకటి వేసి క్రూరంగా తీసుకెళ్తున్న డ్రైవర్ అయిన మాడుగులకు చెందిన పందుల సాంబశివతోపాటు పశువుల ఓనర్ అయిన మాల్‌కు చెందిన ఉమేష్‌పై కేసు నమోదు చేసి, ఏడు దూడలను వాటి సంరక్షణకోసం గోశాలకు పంపినట్లు తెలిపారు.

# అటవీ భూమిలో అక్రమ మట్టిని తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**కట్టంగూర్, జనవరి 11, ప్రభాతవార్త,**





కట్టంగూర్ మండలంలోని బొల్లేపల్లి ఎస్.ఎల్.బి.సి కాల్వ నుండి పెరిందేవిగూడెం నర్సన్న చెరువు వరకు ఉన్న అటవీ భూములు, ౹బచర భూములు సర్వే నెంబర్ 317, 318, 280 లో ఉన్న దాదాపు 110 ఎకరాల భూమిలో అక్రమంగా గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయాల్లో జెసిబి పెద్ద పెద్ద యంత్రాల సహాయంతో మట్టిని దాదాపు 20 అడుగుల లోతు త్రవ్వి వందల ట్రిప్పులు మట్టిని తరలించి మట్టి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఇదే విషయంపై హుమన్ రైట్స్ యాక్టివిస్ట్ ఉబ్బని రాజు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసి సొమ్ము చేసు కుంటున్న వారిపై చర్య తీసుకో వాలన్నారు. మూగ జంతువులకు , పక్షులకు, పశుగ్రాసం ఆవాసం లేకుండా అడవులను, బంచర భూమిని పర్యావరణాన్ని మొత్తం ధ్వంసం చేసి మట్టిని త్రవ్వి అక్కడ రాళ్లతో పెద్ద గుంతలు తవ్వి వదిలేసారని దీనిపై మండల రెవెన్యూ అధికారి తక్షణమే పరిశీలించి ప్రభుత్వ భూమిని పర్యావరణాన్ని కాపాడాలన్నారు.

## ఘనంగా మైనం అంబేద్కర్ జన్మదిన వేడుకలు

**కట్టంగూర్, జనవరి 11, ప్రభాతవార్త,**



మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన 12 వార్డు సభ్యురాలు మైనం ఉమ భర్త, మండల యువజన కాంగ్రెస్ నాయకులు మైనం అంబేద్కర్ జన్మదిన వేడుకలను ఆదర్శ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు మేకల రమేష్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ గ్రామ ఉపసర్పంచ్ గుండు రాంబాబు గౌడ్, 11వ వార్డు సభ్యులు కానుగు శ్రీను, యరకల నాగేష్, సలీమ్, సిగ శ్రీనివాస్ , పిల్లి మహేష్, పేర్ల కుమార్, నల్లమాద యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ రెడ్డిని పరామర్శించిన సర్పంచ్

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 11**



మండలంలోని అక్కెనపల్లి గ్రామ వాస్తవ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాయం శ్యామ్ సుందర్ రెడ్డి తండ్రి గాయం సత్యనారాయణ రెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు కింద పడటంతో కాలుకు గాయమై శస్త్రచికిత్స చేసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న నార్కట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్,మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు,మాజీ వార్డ్ మెంబర్ జొన్నలగడ్డ రాజశేఖర్ రెడ్డి , జాల సైదులు, వేముల వెంకన్న,నాగిరెడ్డి తదితరులు ఆయనను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## అమ్మనబోలును మండలంగా ప్రకటించాలి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 11**



నార్కెట్పల్లి మండలంలోని అమ్మనబోలు గ్రామం,పరిసర గ్రామాలను కలిపి మండలంగా ప్రకటించాలని గ్రామ సర్పంచ్ కొంపల్లి సైదులు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రులతో కలిసి చర్చించి తగు నిర్ణయం తీసుకోవడానికి ప్రయత్నిస్తామని ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామ శాఖ అధ్యక్షుడు కావటి పరశురాం, ఉపసర్పంచ్ సునీత మల్లేష్,వార్డు సభ్యులు లవకుమార్, సురుగు కుమార్, ఎలుక లింగయ్య శిరీష,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కావటి యాదయ్య,రాపోలు వెంకన్న, బిక్షం డాక్టర్, బాసాని మల్లేష్, యుద్ధం రెడ్డి,డీజే గణేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సంక్రాంతి సంబరాలకు ఆహ్వానం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 11**



నార్కట్పల్లి గ్రామంలో ఈనెల 14న నిర్వహించానున్న సంక్రాంతి సంబరాలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశమును ఆహ్వానించారు మండల నాయకులు. సంక్రాంతి సంబరాలు సందర్భంగా నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలు, కుర్చీల పోటీలు, స్కిప్పింగ్ తదితర పోటీలకు బహుమతి ప్రధానోత్సవనికి రావాలని ఎమ్మెల్యే వేముల వీరేశం ను మాజీ ఎంపీటీసీ సిలువేరు హేమలత గిరి, సర్వర్ తదితరులు ఆహ్వానించారు.

## పోగుల పిచ్చమ్మ మృతికి మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి ఘన నివాళులు

**కట్టంగూర్, జనవరి 11, ప్రభాతవార్త,**

కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన పోగుల నరసింహా గౌడ్ తల్లి పిచ్చమ్మ దశదిన కార్యక్రమంలో కట్టంగూరు మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో కురుమూర్తి మాజీ సర్పంచ్ బూరుగు శీను, కట్టంగూర్ ఉప సర్పంచ్ గుండు రాంబాబుగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, యర్కల సైదులు, వార్డు సభ్యులు అయితగోని సైదులు గౌడ్, ముషం లావణ్య ఉమేష్, బొమ్మగాని మహేష్ గౌడ్, కానుగు శ్రీను, ఎరుకల శశిధర్, మైనం ఉమా అంబేద్కర్, నాయకులు చెవుగోని వెంకన్న, కొంపల్లి శ్రీకాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.






## ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ ప్రభాతవార్త జనవరి ॥** నకిరేకల్ పట్టణంలో ఆదివారం నాడు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు ఎమ్మెల్యే వేముల వీరేశం ఆటో డ్రైవర్లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వీరేశం అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చౌగొని రజిత శ్రీనివాస్ గౌడ్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి కార్మిక సంఘ నాయకులు శిగ. శీను గౌడ్. ఆటో యూనియన్ సభ్యులు యాతాకుల సతీష్ కొండ నరేష్ దైద అశోక్ ఒంటిపాక విక్రం యాతాకుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## మాజీ సర్పంచ్ బండారు మల్లయ్య విగ్రహావిష్కరణ చేసిన ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి

ఎమ్మెల్యే మందుల సామిల్



**శాలిగౌరారం .ప్రభాత వార్త. జనవరి ॥** శాలిగౌరారం మండలం ఉప్పలంచ గ్రామం మాజీ సర్పంచ్ బండారు మల్లయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ముఖ్య అతిథులుగా భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కుమార్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ విచ్చేసి బండారు మల్లయ్య విగ్రహావిష్కరణ చేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి అన్నే బోయిన సమరం రెడ్డి ధనుంజయ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మృతురాలికి నివాళులర్పించిన సర్పంచ్,నాయకులు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి ॥**



నార్కెట్ పల్లి పట్టణంలో ని 6వార్డు కు చెందిన పెరుమాండ్ల పుల్లామ్మ ఆదివారం అకాల మరణం చెందారు. ఆమె మృతి పట్ల సంతాపం తెలియ జేస్తూ మృతదేహానికి పూలమాల వేసి శ్రంద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు నార్కెట్పల్లి గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్. నివాళులర్పించిన వారిలో వార్డు సభ్యులు బకారం జనార్దన్, మంద ఉమ గిరి ప్రసాద్, గ్రామ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# శతాధిక వృద్ధుడికి సత్కారం

**నూరేళ్ల పుల్లారెడ్డికి కుటుంబ సభ్యులు చేసిన చిరు సన్మానం**
**రెండుసార్లు గరిడేపల్లికి సర్పంచిగా పనిచేసిన పుల్లారెడ్డి స్వతంత్ర సమరయోధుడిగా గుర్తింపు నేటికీ సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్న వందేళ్ళ పుల్లారెడ్డి**



**గరిడేపల్లి, జనవరి 11, ప్రభాతవార్త :** ఎవరైనా మనల్ని ఆశీర్వదిస్తే నూరేళ్లు చల్లగా ఉండాలి అని దీవెనలు అందిస్తూ ఉంటారు..... కానీ నూరేళ్ల జీవితం అందరికీ శాశ్వతమా..... కాదు కాదు నేటి ఆధునిక ప్రపంచంలో..... కాలుష్యంతో నిండిపోయిన వాతావరణంలో....... విచ్చల విడిగా రసాయన మందులతో నిండిపోయి విషతుల్యమైన ఆహారంతో..... నిత్యం నవ యవ్వన యువకులు యువకులు, చిన్నారులు వివిధ రకాల జబ్బులతో రోగాల బారిన పడుతూ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ చేసిన కష్టం సంపాదించిన రూపాయ వైద్యం కోసం ఖర్చు పెడుతున్న రోజులువి..... కాదంటారా..... వీటన్నిటిపై విజయం సాధించి..... భూమిపై పుట్టి వందేళ్లు పూర్తయిన ఈనాటికి బీపీ, షుగర్ ఏ ఇతర జబ్బులు లేకుండా పూర్తిస్థాయి ఆరోగ్యంగా తన పని తను చేసుకుంటూ ఒక్కడే ఎక్కడికైనా వెళ్తుంటాడు వస్తుంటాడు...... ఇలా అన్ని పనులు తానే చేసుకుంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న ఒక శతాధిక వృద్ధుడిని కుటుంబ సభ్యులు, తన మేనకోడళ్ళు కలిసి చిరు సత్కారాన్ని అందించారు...... ఆయన సంపూర్ణ ఆరోగ్యం అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది అనటంలో సందేహం లేదు...... రాగి సంకటి నుంచి జొన్న అన్నం నుంచి నేడు మనం తింటున్న వరి అన్నం వరకు ఆయన అన్నీ చూసి ఏది కాదనకుండా తిని ఆరోగ్యంగా నిలబడి దేవుడు ఇచ్చిన వరంతో భూమిపై పుట్టి వందేళ్లు పూర్తి చేసుకున్న ఘనతను సాధించాడు...... ఇంతటి ఘనతను సాధించిన ఆ వ్యక్తి మండల కేంద్రమైన గరిడేపల్లికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, స్వతంత్ర సమరయోధుడు బండ పుల్లారెడ్డి. ఈయన 1927 వ సంవత్సరంలో జన్మించి చిన్నపాటి చదువు చదివి గ్రామానికి రెండుసార్లు సర్పంచిగా ఎన్నికయ్యారు. ఈయన సర్పంచిగా పనిచేసిన సమయంలో జిల్లాలో గరిడేపల్లి ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైంది. రజాకారులపై నైజాం నవాబులపై జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న పుల్లారెడ్డి ప్రభుత్వం తెలంగాణ సాయుధ పోరాట యోధుడిగా, స్వతంత్ర సమరయోధునిగా గుర్తించింది. పుల్లారెడ్డికి ఇద్దరు ఆడపిల్లలు, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. అందరూ వ్యాపారాలు ఉద్యోగాలు చేసుకుంటూ స్థిరపడ్డారు. పిల్లలు గ్రామానికి దూరంగా ఉన్న పట్టణంలో ఉంటున్నప్పటికీ తను మాత్రం భార్యతో కలిసి గరిడేపల్లిలోని తన కట్టుకున్న ఇంటిలోనే నివసిస్తున్నారు. నేటికీ ప్రతిరోజు గ్రామంలో తిరుగుతూ అందరినీ పలకరిస్తూ ఉంటాడు. లైవ్ న్యూస్ చానళ్లు, యూట్యూబ్ లు, వెబ్సైట్లు మారుమూల ప్రాంతంలో ఉన్న ఒక అనామకుడిని పలకరించుతున్న రోజులు ఇది. కానీ పుల్లారెడ్డి మాత్రం నేటికీ ప్రతినిత్యం వేకువజామునే లేచి దినపత్రికలు చదివే అలవాటు ఉంది. ఈరోజు వరకు కొనసాగుతూనే ఉంది. ఎక్కడ ఏ దినపత్రిక కనిపించిన అక్కడ కొద్దిసేపు ఉండి పత్రికను మొత్తం చదివి వెళ్ళటం ఆయన అలవాటు. వందేళ్లు పూర్తి చేసుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్న తన ఇంటి మనిషికి చిరు సత్కారం చేయాలని ఉద్దేశంతో పుల్లారెడ్డి కుటుంబ సభ్యులు, మేనకోడళ్ళు అంతా కలిసి ఆదివారం గరిడేపల్లిలోని పుల్లారెడ్డి స్వగృహంలో ఘనంగా సత్కరించి ఆయన ఆశీర్వాదాలను పొందారు. ఆయన తన సంపూర్ణ ఆరోగ్యానికి కారణాలుగా నడక, మిత ఆహారం, కాయ కష్టం ఇవి చేసిన వారందరికీ ఆరోగ్యం, ఆయుష్షు తప్పనిసరిగా పెరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ చిన్న చిట్కాలు పాటిస్తే ఏ ఒక్కరికి ఏ మందులు అవసరం లేదని అందరి ఆరోగ్యం మంచిగా ఉంటుందని ఆయన అందరికీ సూచించారు. కార్యక్రమంలో భార్య కాంతమ్మ, కూతుళ్లు, కుమారులు విజయలక్ష్మి, చంద్రశేఖర్ రెడ్డి, లలిత మురళీధర్ రెడ్డి, ప్రశాంతి, మేనకోడళ్ళు రామనరసమ్మ పుల్లమ్మ, చంద్రమ్మ, జానకమ్మ, కోటమ్మ, ధనమ్మ , కృష్ణకళ చంద్రమ్మ, మాజీ సర్పంచులు రావుల రాములయ్య, త్రిపురం సీతారామరెడ్డి, మేకపోతుల చంద్రయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ బండా నర్సిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి పోలిశెట్టి అంజయ్య, బండ సీతారాం రెడ్డి, గిల్లి సతీష్, బండ కృష్ణారెడ్డి, పెండెం ధనయ్య, పలువురు గ్రామ పెద్దలు, యువకులు, పుల్లారెడ్డి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టం పేరు మార్పు సంస్కరణలు నిలిపివేయాలి

**హుజూర్ నగర్ టౌన్, జనవరి11, ప్రభాత వార్త:**



కేంద్రంలోని మోడీ ప్రభు త్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ను రద్దు చేసి, 2025 పేరుతో 197వ బిల్లుతో జి రాంజీ నూతన బిల్లు తెచ్చారని ఈ బిల్లు చట్టమైతే ఉపాధి హామీ చట్టం తల లేని మొండంగా తయారు అవు తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు అన్నా రు. ఆదివారం హుజూర్ నగర్ అమరవీరుల స్మారక భవనంలో తుమ్మకొమ్మ యోనా అధ్యక్షతన జరిగిన సిపిఎం పట్టణ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఈ కొత్త బిల్లు గ్రామీణ కూలీలకు ఉన్న ఉపాధిని లేకుండా చేస్తున్నదని, పనిదినాలు 125 రోజులకు పెంచుతు న్నట్టు చెప్పి 60 రోజుల పని నిషేధం విధించారని విమర్శించారు. 90 ఉపాధి హామీ పనుల నిధులు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం 10 వాటా దళం గత చట్టం ప్రకారం ఉండేదని ఇప్పుడు 40 వాటా రాష్ట్రాలు ఇవ్వాలని చెప్పటం కేంద్ర ప్రభుత్వం ఈ చట్టం ఎత్తివేయాలనె కుట్రలో భాగంగా ఉందన్నారు. గతంలో పంచాయతీలకు చట్టంలో ప్రధాన పాత్ర ఉన్నదని ఇప్పుడు అన్ని అధికారాలు కేంద్రంకు ఉంటాయని అన్నారు, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టమే ఉండాలని , 2025 కొత్త బిల్లు వద్దే వద్దని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీలం, శీను, రేపాకుల మురళి, తురక వీరయ్య, చిన్నం వీరమల్లు, ఎలక సోమయ్య గౌడ్, ప్నాశ వెంకటనారాయణ, శీలం వెంకన్న, పాశం వీరబా బు,మీసాల వీర బాబు, పంగ వెంకటి, దుగ్గి వేణు, ఇంటి తిరపయ్య, చింతకా యల మల్లయ్య, ఉప్పతల్ల గోవిందు పాల్గొన్నారు

# ఘనంగా కూడారై వేడుకలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 11**

ధనుర్మాస ఉత్స వాలలో భాగంగా గోదారంగనాయక స్వాములకు ప్రీతికరమైనటువంటి కూడారై వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో నార్కట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉదయాన్నే తిరుప్పావై సేవ, అమ్మవారి పల్లకి సేవ, కూడారై ప్రత్యేక పూజా కార్య క్రమాలు అర్చకులు కృష్ణమాచార్యులు, వేణాచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్,కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా పూజించి కూడారై ప్రసాదాలను స్వీకరించారు. గత నెల రోజులుగా నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్స వాలలో భాగంగా ఈనెల 14వ తేదీన గోదా రంగనాయక స్వామి కళ్యాణ మహోత్స వాన్ని నిర్వహించనున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఐతరాజు రమేష్, యాద వెంకన్న, సామ కొండల్ రెడ్డి, బిళ్ళ కంటి శ్రీకాంత్, బెల్లీ దశరథ, స్థానికులు పసునూరి దయాకర్, దేవరశెట్టి నారాయణ, పసునూరి యాదగిరి రెడ్డి, పసునూరి శ్రీనివాసులు, దోసపాటి విష్ణుమూర్తి, అమరవాది రాములు, గంధం భాస్కర్,ఇడుకుల్లా బిక్షమయ్య, పబ్బతి శేఖర్, రేపాల శివశంకర్, దోసపాటి భాస్కర్, బండారు రమేష్, బాశెట్టి శ్రీనివాస్ ప్రవీణ్, బురుగు జనార్ధన్, తల్లం శారదా, మహిళ భక్తులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# నల్గొండ పెరిక కుల సంక్షేమ సంఘం జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

**నల్గొండ టౌన్ జనవరి 11, ప్రభాత వార్త:**



నల్గొండ జిల్లా పెరిక కుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ను శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నివాసంలో ఆదివారం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముత్తినేని శ్యాంసుందర్, కొనకంచి వీర రాఘవులు, జిల్లా కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కుల సంఘాలు ఐక్యతో మెలిగి సామాజిక అభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు కృషి చేయాలని సూచించారు. ఈ యేడాది మీరు తలపెట్టే కార్యాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, జిల్లా గౌరవ సలహాదారులు డాక్టర్ వలిశెట్టి మనోహర్, ఇండ్ల మల్లయ్య, జిల్లా ఆర్థిక కార్యదర్శి వలిశెట్టి పరశరాములు, పెరిక హాస్టల్ అధ్యక్షులు వలిశెట్టి హరి నారాయణ, ప్రధాన కార్యదర్శి సముద్రాల నారాయణ, నల్గొండ పట్టణం అధ్యక్షులు నెమ్మాని కాంతారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి వనపర్తి అశోక్, పెరిక హాస్టల్ కోశాధికారి దొంగరి పాపయ్య, హాస్టల్ సహాయక కార్యదర్శి కారె రాములు, జిల్లా మీడియా ఇన్చార్జి సుంకరి సైదులు, ముత్తినేని గిరిధర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాత, జిల్లా మహిళ గౌరవ అధ్యక్షురాలు వలిశెట్టి స్వప్న, రాష్ట్ర మహిళా కార్యదర్శి కొండ్ర స్వరూప, మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు బొలిశెట్టి బిక్షపతి ముత్తినేని యాదయ్య తదితరులు ఉన్నారు.

# క్రికెట్ కిట్లు పంపిణీ చేసిన ఎంపీ చామ

**శాలిగౌరారం. ప్రభాతవార్త. జనవరి 11**



శాలిగౌరారం మండలం లో ది.లీ.శి ఫంక్షన్ హాల్ లో క్రికెట్ కిట్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ తో కలిసి వివిధ గ్రామాల నుండి వచ్చిన యువకులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు.ఎంపీ చామల మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువకుల ఆనందం, ఆహ్లాదం, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ఆయన లక్ష్యం అని తెలిపారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో గత ఏడాది విజయవంతంగా సీఎం కప్పు నిర్వహించినట్లే, ఈ సంవత్సరం నిర్వహిస్తారు అన్నారు. యువత క్రీడలు ఆడడం వల్ల మనసికంగా మరియు శారీరకంగా దృఢత్వం కలిగి ఉండి నిత్య జీవితంలో కూడా ప్రతి విషయంలో పోటీ తత్వం కలిగి ఉండి ముందుకు వెళ్తారు అన్నారు. ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా చెడు వ్యసనాలకు బానిసలైతూ తమ యొక్క బంగారు భవిష్యత్తును నిర్వీర్యం చేసుకుంటున్నారు అన్నారు. గ్రామాలలో ఉన్నటువంటి యువకులలో క్రీడా ప్రతిభను వెలికితీస్తూ మన రాష్ట్రానికి దేశానికి పేరు తెచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తూ వాళ్లకు ఈ క్రికెట్ కిట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు నూతనంగా ఎన్నికైన సర్పంచులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రాల దండి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం

**బీబీనగర్, జనవరి 11 ప్రభాతవార్త:**
మండలంలోని గుర్రాల దండి గ్రామంలో గుర్రాల దండి ప్రీమియర్ లీగ్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ లు ప్రారంభించారు. ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పిట్టల అశోక్ లు సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, బీబీనగర్ ఉప సర్పంచ్ గోలి నర్సింహారెడ్డి, సర్పంచ్ ధరావత్ గోపి నాయక్, ఉపసర్పంచ్ ధరావత్ శ్రీను నాయక్,



ధరావత్ సతీష్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ్మా, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొలను నిఖిల్ రెడ్డి, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు దేశం విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే సమక్షంలో చేరికలు

**గుండాల ,జనవరి 11 ప్రభాతవార్త:**
గుండాల మండలంలోని వస్తా కొండూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల అనంతరం గ్రామ రాజకీయాల్లో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఈ చేరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో గ్రామ సర్పంచ్ లింగాల అనిల్ కుమార్, మాజీ సింగిల్ విండో చైర్మన్ లింగాల బిక్షం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కొత్తగా చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.కాంగ్రెస్



పార్టీలో చేరిన వారిలో గ్రామ శాఖ అధ్యక్షుడు వీరమల్ల సోమన్న, మచ్చ శాఖ అధ్యక్షుడు యాట రాజు, సింగారం వెంకన్న, బీఆర్ఎస్ రైతు కోఆర్డినేటర్ నల్లు ప్రభాకర్ రెడ్డి, నన్నుబోతు గణేష్, దిండిగాల స్వామిరావు, షేక్ మదర్, పిట్టల శ్రీనివాస్, బట్ట మేకల మల్లయ్య, పరమేష్, సోమయ్య, దొడ్డి సతీష్, దొడ్డి రాజశేఖర్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## రోడ్లకు ఇరువైపుల ఉన్న కంపచెట్ల తొలగింపు

**ఆత్మకూరు ,జనవరి 11 ప్రభాతవార్త:**
ఆత్మకూర్ గ్రామ పరిధిలోని ఆత్మకూర్ మెయిన్ రోడ్డునుంచి సాగుబావి మైసమ్మ గుడికి వెళ్లే దారి వరకు, అలాగే కాముని గూడెం వరకు ఇరువైపులా జంగల్ కటింగ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.గ్రామ పరిసరాలను శుభ్రంగా ఉంచడం, రహదారి ప్రయాణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ గ్రామ ఉపసర్పంచ్ నరేష్, మాజీ సర్పంచ్ బిసు చందర్ గౌడ్, బీఆర్ఎస్ మండల నాయకులు లోడి శ్రీనివాస్ గౌడ్, ఆరవ వార్డు మెంబర్ లోడి శ్రీనివాస్, లోడి మధు, లోడి శ్రీశైలం, లోడి మహేందర్, రాగటి మల్లేష్, బూడిది వెంకటేష్, లోడి రాజు, ఆలకుంట్ల మల్లేష్ పాల్గొన్నారు.అలాగే బీఆర్ఎస్వి మండల



నాయకులు కదిరె నవీన్, నాగం మధు, మాదా నరేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సహకరించారు.గ్రామ అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.

## నూతన ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

**ఆత్మకూరు (ఎం)జనవరి 7 ప్రభాతవార్త:**
సంఘబంధం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బీసు ధనలక్ష్మి ్మ చందర్ గౌడ్ ను,అలాగే నూతనంగా ఎన్నికైన వార్డు మెంబర్లు కొంగరి పుష్పలత, పైళ్ల ప్రసన్న, తవిటి శైలజ, రంగ సంధ్యారాణి లను ఘనంగా సన్మాన చేశారు.ఈ కార్యక్రమంలో సంఘబంధం అధ్యక్షురాలు రచ్చ పల్లవి, కార్యదర్శి ఎండీ షాహీన్, కోశాధికారి తవిటి లక్ష్మి ్మ, వి ఓ ఏతవిటి స్వప్న, మాజీ ఉప సర్పంచ్ దొంతరబోయిన నవ్య ,మహిళా సంఘబంధ సభ్యులు జయమ్మ, హంసమ్మ, చంద్రమ్మ, మమత, గౌరమ్మ, లక్ష్మి ్మ, సత్యలక్ష్మి ్మ, కలమ్మ, పావని, కల్పన, సంధ్యారాణి



తదితరులు పాల్గొని నూతన ప్రజాప్రతినిధులను అభినందించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు మెంబర్లు గ్రామ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని, మహిళల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**
: జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి ఉన్నత కళాశాల 1992-95 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు.సుమారు 30 ఏళ్ల అనంతరం మళ్లీ కలుసుకున్న మిత్రులు కళాశాల రోజులను,పూర్వ రాజకీయ శాస్త్ర అధ్యాపకులు చాగంటి బుచ్చయ్య గురువును పూలమాలలు వేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో వెలిమినేటి జహంగీర్, మైపాల్ రెడ్డి, ఆకుల సుధాకర్, కరుణాకర్ రెడ్డి, వెంకట్ స్వామి, చిలువేరు రమేష్, వెంకట్ రెడ్డి, మల్లేష్, సునీల్, విద్యాసాగర్ రెడ్డి, బాలాజీ, ఇందిర, విజయలక్ష్మి ్మ, ప్రపూర్ణ, మాధవి, రాణి, అప్సర్, సుకన్య, రేణుక, మాధవి, రమ తదితరులు పాల్గొన్నారు.



## జి పి కార్మికుడి కుటుంబానికి అండగా శ్యాంసుందర్ రావు



**బీబీనగర్, జనవరి 11 ప్రభాతవార్త:**
బీబీనగర్ పట్టణానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు పొట్ట నరసింహ్మా ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ మరణించాడు. అతడి కుటుంబానికి బీజేపీ రాష్ట్ర నాయకులు పిఆర్ ఫౌండేషన్ అధినేత టీవీ శ్యాంసుందర్ రావు ఆదివారం పరామర్శించారు. పదివేల రూపాయలు ఆర్థిక సహాయం వెంటనే అందజేశారు. ఈ సందర్భంగా నరసింహ్మా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొట్ట నవీన్ కుమార్, పొట్ట వెంకటేశ్వర్లు, వెంపటి సుదర్శన్, బరిగల రవికుమార్, పొట్ట భాస్కర్, పంజాల ప్రవీణ్ గౌడ్, రాజు, వెంకట్, కృష్ణ, టిల్లు, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**బీబీనగర్, జనవరి 11 ప్రభాతవార్త:**
మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన గొట్టే ముక్కుల ఆకాష్ చారి కి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాలకూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో చెక్కులను



అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్, ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవరెడ్డి, వార్డు సభ్యులు బింగి లావణ్య రమేష్, తూర్పునూరి అశ్విని బాలరాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జేరిపోతుల బాలయ్య, కోశాధికారి ఈసారపు కృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు వనం కొండల్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు వనం శ్రీశైలం గౌడ్, మచ్చ సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.మండలంలోని మక్త అనంతారం గ్రామంలో మునుకుంట్ల భరత్ కి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును సర్పంచ్ ధర్మబోయిన కిలేందర్ ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గ్యార మనీషా వెంకటేష్, వార్డ్ సభ్యులు మారబోయిన వర్మ, పుట్ట ప్రసాద్, బూత్కూరి కలమ్మ సత్తయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ధర్నా బోయిన జంగయ్య, కనకబోయిన నరసింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## వెంకిర్యాల లో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**బీబీనగర్, జనవరి 11 ప్రభాతవార్త:**



మండలంలోని వెంకిర్యాల గ్రామంలో శ్రీ లక్ష్మీ ్మ నారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో సంక్రాంతి పండుగ సందర్భంగా యాకరి రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలలో గ్రామం నుండి పెద్ద ఎత్తున మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో మొదటి స్థానము నాశ మోని స్వప్న, రెండవ స్థానము చింతకింది రాధిక, మూడవ స్థానము అరిగే మంజుల గెలుపొందారు. పోటీల్లో గెలుపొందిన వారికి వెల్లంకి హర్షవర్ధన్ రెడ్డి, రాచమల్ల శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ నాగలక్ష్మి ్మ లక్ష్మీ ్మనారాయణ, గౌట్ మల్లికార్జున్, చింతల శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మీ ్మనారాయణ, గ్రామ వార్డు సభ్యులు బహుమతులు అందజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ఆత్మకూరు ( ఎం)జనవరి 11 ప్రభాతవార్త :**
యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులు మజ్జిగ మానస, లోడి అఖిలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, అవసరమైన ప్రతి అర్హుడికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి లో కీలక పాత్ర పోషించాలి

. యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

డాక్టర్ రమాదేవివెంకట యాదవ్

మిర్యాలగూడ, జనవరి 11 ప్రభాతవార్త





గ్రామ ప్రజలు ఆదరించి అభిమానించే అవకాశం ఇచ్చిన సర్పంచ్ పదవిని ప్రజలకు సేవ చేసే అవకాశం గా భావించి వారికి అందుబాటులో ఉంటూ నిరంతరం సేవలందించడంతోపాటు వారి సమన్వయ సహకారం భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని యాదవ సంఘం విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు బట్టు రమాదేవివెంకట్ యాదవ్, సర్నాల వెంకయ్యయాదవ్ లు అన్నారు. ఆదివారం స్థానిక యాదవ సంఘ భవన కార్యాలయంలో పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య యాదవ్ ల ఆధ్వర్యంలో డివిజన్ వ్యాప్తంగా ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచులు ఉప సర్పంచ్ లు గా ఎన్నికైన ప్రజా ప్రతినిధులను శాలువాలతో పూలమాల లతో ఘనంగా సన్మానించారు. అనంతరం సీనియర్ పాత్ర కేయులు, యాదవ సంఘం నాయకులు జంగా లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన అఖిల భారత యాదవ సంఘం 2026 కాలమానిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా, సామాజికపరంగాఎంతో అభివృద్ధి చెందుతున్న యాదవులు రాజకీయ రంగంలో ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు. నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలమానినీ యాదవుల ఐక్యత కోసం పనిచేస్తుందని ఇంతమంది యాదవులను సంఘటిత పరిచి కాలమానినీ రూపొందించడం అభినందనీయమని అన్నారు. గెలుపొందిన సర్పంచులు వారి గ్రామాలలో అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతూ కీలకపాత్ర పోషించాలని, అలా పోషించినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. గెలుపొందిన సర్పంచులు జక్కల రమణమ్మ ఎల్లయ్య యాదవ్, కునుకుంట్ల అంజయ్య, గుండెబోయిన వెంకన్న, రాయనబోయిన పుల్లయ్య యాదవ్, చిలకల మురళి యాదవ్, ఉపసర్పంచ్లు చిలుకల సతీష్, గుండెబోయిన మల్లయ్య, గోవిందు చిట్టెమ్మ, చిర్ర మల్లేష్ యాదవ్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పిన్ని పోయిన శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు జడ రాములు, కంచుగట్ల లింగయ్య, కన్నెబోయిన వెంకటేశ్వర్లు, గుడిపాటి మట్టయ్య, డిబిఆర్ యాదవ్ , కట్టెబోయిన లక్ష్మణ్ యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అర్వ అశోక్, చిర్ర మల్లయ్య, కలికినబోయిన కోటయ్య, గంగుల బిక్షం, బచ్చునబోయిన మహేష్, బొమ్మనబోయిన శ్రీనివాస్, చెవుల రాములు, వెంకట్ రాములు,చిమట శ్రీను, పుట్టపాక శ్రీనివాస్, పెద్ద బోయిన వెంకటేశ్వర్లు,చిలుకల అబ్బులు, గుడిపాటి రవి, పొన్నబోయిన మధు, పగిడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ




## అభయాంజనేయ స్వామి వార్షికోత్సవాలు జయప్రదం చేయాలి

మిర్యాలగూడ, జనవరి 11 ప్రభాతవార్త



అడవిదేవులపల్లి మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో నిర్వహిస్తున్న అభయాంజనేయ స్వామి దేవాలయ ఐదో వార్షికోత్సవ పూజలు జయప్రదం చేయాలని ఆలయ కమిటీ ఛైర్మెన్ సూర ప్రసాద్ గౌడ్, మొల్కచర్ల గ్రామ సర్పంచ్ ముని నాయక్ లు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో సినీ నటుడు కూరాకుల రవీంద్రనాథ్ తో కలిసి జాతర పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. జాతరను పురస్కరించుకొని గ్రామంలో రాష్ట్ర స్థాయి ఎద్దుల పందాలు నిర్వహిస్తున్నమని, విజేతలకు నగదు బహుమతులు అందిస్తామని తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉల్లెందుల వెంకటేశ్వర్లు, వెచ్చాల శ్రీను తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పేదలకు వరం ఎమ్మెల్సీ శంకర్ నాయక్



మిర్యాలగూడ, జనవరి 11 ప్రభాతవార్త

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పేదలకు వరం అని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం పట్టణం లోని విద్యానగర్ కాలనీలో నిర్వహించిన ప్రజాపాలనలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా 16మంది లబ్ధిదారులకు రూ.10 లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని అన్ని వర్గాల సంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తుందన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రతినిధులను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 33 వ వార్డు బిఆర్ఎస్ ఇంచార్జీ మీలా వంశీ స్వాతి ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

సూర్యాపేట టౌన్, జనవరి 11, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని విద్యానగర్, శ్రీరాం నగర్ నందు 33 వ వార్డు బిఆర్ఎస్ ఇంచార్జి మీలా వంశీ స్వాతి ఆధ్వర్యంలో ముందస్తుగా ఆదివారం సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ముగ్గుల పోటీలలో వందమంది కాలనీవాసులు పాల్గొన్నారని, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేసినట్లు తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు ఉత్సాహంగా ముగ్గులు వేయుటకు ఉచితంగా రంగులు అందజేసినట్లు తెలిపారు. ఈ వార్డులో మన సంస్కృతి సాంప్రదాయాలు భవిష్యత్ తరాలకు ప్రతి ఒక్కరు కొనసాగించేలా గణేష్ నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ ఉత్సవాలు, హోలీ, భోగి, ముగ్గుల పోటీలు ఎన్నో సంవత్సరాల నుంచి ఆధ్యాత్మికంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జి, జగదీష్ రెడ్డి ఆశీస్సులతో 33 వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న

## వృద్ధుల ఆశ్రమంలో పండ్ల పంపిణీ



మిర్యాలగూడ,జనవరి 11 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం కొత్తగూడెం లోని మహర్షి దయానంద సేవాశ్రమంలో ఆదివారం మిర్యాలగూడ పట్టణానికి చెందిన సరళ కుమార్తె అర్చన పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ కంబాల శివ లీల మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకునేందుకు స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్చన, శ్వేత, పద్మావతి, నిర్వాహకులు తదితరులు తదితరులు పాల్గొన్నారు...

## ఆర్థిక సాయం అందచేత

మాడుగులపల్లి, జనవరి 11ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన గుండ్ల పల్లి సంతోష్ రెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యం తో మంచానికే పరిమితం కాగా, విషయం తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. వైద్య ఖర్చుల నిమిత్తం 30 వేల రూపాయలను, ఆదివారం స్థానిక నాయకులు,మాడుగుల పల్లి సర్పంచ్ ఆరూరి నరేష్ చేతుల మీదుగా బాధితుడికి అందచేశారు. కార్యక్రమం లో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల వెంకన్న,మండల నాయకులు మంత్రాల వెంకట్ రెడ్డి,పుల్లెం ల నర్సింహా, సుదీర్ తదితరులున్నారు.



## ఆర్థిక సహాయం అందజేత



బీబీనగర్, జనవరి 11 ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది పొట్ట నరసింహ కుటుంబానికి మాజీ వార్డ్ సభ్యులు సామల వేణు, టంటం రాఘవేంద్ర, గోరుకంటి నరేష్, గోరుకంటి మహేష్ లు ఆదివారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పొట్ట వెంకటేష్, పొట్ట యాదమ్మ, బాలయ్య, నరసమ్మ,రాజు తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న జైనపల్లి పకీర్ గూడెం రోడ్డు పనులు

బీబీనగర్, జనవరి 11 ప్రభాతవార్త:

మండలంలోని జైనపల్లి గ్రామం నుండి ఫకీర్ గూడెం వరకు బీటీ రోడ్డుపలలు గతంలో వర్షం కారణంగా ఆగిపోగా తిరిగి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం పనులు ప్రారంభమైనట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు దూడల మధు గౌడ్ తెలిపారు. ఆదివారం పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తంతరపల్లి బాలకృష్ణ గౌడ్, గోపనపల్లి రాజశేఖర్, దేవతల బాలకృష్ణ, సయ్యద్ షానూర్ తదితరులు ఉన్నారు.



# వైభవంగా కూడార్రై మహోత్సవం

ప్రత్యేక అభిషేకాలు, హోమాలు .....

భక్తులతో కిటకిటలాడిన శ్రీ కోదండ రామాలయం



**నేరేడుచర్ల జనవరి 11 ప్రభాతవార్త** నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాస మహోత్సవాల సందర్భంగా ఆదివారం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో సాంప్రదాసిద్ధంగా కుడార్రై మహోత్సవాన్ని నిర్వహించారు, ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ, వేద పండితులు నరసింహ ఆధ్వర్యంలో వేకువజామున నె ఆలయ మండపంలో ప్రత్యేకంగా వేసిన ముగ్గులపై సంప్రదాయ సిద్ధంగా వండిన ప్రసాదాన్ని గంగాలలో నింపి27 పాశురం పఠించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేసి



భక్తులకు అందజేశారు, ఆలయ మంటపంలో ఆవు పాలు ఆవు పెరుగు ఆవు నెయ్యి పంచదార పండ్ల రసాలతో అభిషేకం చేశారు, అనంతరం వేద మంత్రాలతో శ్రీ హనుమత్ సుదర్శన నరసింహ హోమాన్ని నిర్వహించారు, జైశ్రీరామ్ గోవింద నామాలతో ఆలయం మార్మోగింది,వేకువ జాము నుండే అత్యధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఆలయం కిటకిటలాడింది, హోమంలో కూర్చున్నభక్తులకు ప్రత్యేకంగా పూజ చేసిన కంకణాలను అందజేశారు అనంతరం ఆలయకమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్య నారాయణరెడ్డి, ఆలయ ధర్మకర్త రాచకొండ నాగ మాధవరావు, పులిజాల వెంకట రమణరావు, చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి , ఉప్పల కృపాకర్, పొనుగోటి జంగారావు, తాటికొండ వెంకటరెడ్డి, జెట్టి వెంకన్న, మురాశెట్టి రమేష్, కొప్పు లక్ష్మీనారాయణ, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు

# 16వ వార్డు మున్నూరు కాపులకు ఇవ్వాలి

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 11,ప్రభాత వార్త :**

హుజూర్ నగర్ పట్టణంలో గల లింగగిరి రోడ్ మామిడి తోట లో ఆదివారం 16 వ వార్డ్ మున్నూ రు కాపు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. అత్యధిక మున్నూరు కాపు ఓట్లు హుజూర్ నగర్ నియోజకవర్గం లోనే ఉన్నాయని అందులో పట్ట ణ మున్సిపాలిటీ 16వ వార్డు లో అత్యధికంగా 245 నుంచి 270 దాకా ఉన్నాయని అన్నీ పార్టీలు మున్నూరు కాపులకే ఈ వార్డు ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సమావేశానికి రామి శెట్టి రాము అధ్యక్షత వహించగా తూముల శ్రీనివాస్, చిట్టిప్రోలు రమేష్, ఆకులరాము కంబాల శ్రీనివాస్, రామిశెట్టి నాగేశ్వర రావు, పోటు నాగేశ్వరరావు రామిశెట్టి ఉపేందర్, పోటు సతీ ష్, రామిశెట్టి వెంకటేశ్వర్లు, రావి నూతల గోపి, కుమ్మరికుంట్ల కార్తీక్ చందాల శ్రీనివాస్, చేపూరి శేషుకుమార్, లక్కీశెట్టి హను మంతరావు, పోటు ఉపేందర్, అనంత



నరసింహారావు, పిట్టల వెంకటేశ్వరరావు, చందాల భద్ర య్య, ఆర్ ఆంజనేయులు, అంబ టి బ్రహ్మాజీ, ఆర్ రాము, ఆర్ నరసయ్య, ధీరజ్ రమేష్, శ్రీను సిహెచ్ శేషుకుమార్,ఊస వెంక టరమణ, ఏ సురేష్, ఆర్ శ్రీనివా సరావు, రమేష్ సత్యనారాయ ణ పి వెంకటేశ్వర్లు ఎన్ వీరబా బు, పి సాగర్, సిహెచ్ నరేష్ ఆకుల పూర్ణచంద్రరావు, సిహెచ్ శీను ఇతర నాయకులు పాల్గొన్నారు

# మన శంకర వరప్రసాద్ సినిమా పోస్టర్ ఆవిష్కరణ

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 11, ప్రభాతవార్త :**




అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షులు రవణం స్వామి నాయుడు

ఆదేశాల మేరకు హుజుర్ నగర్ లో మెగా అభి మానుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మన్నశకర వరప్ర సాద్ సినిమా పోస్టర్ ను అభి మానులు అందరూ కలిసి ఆవి ష్కరించారు. మెగా అభిమాన సంఘాల నాయకులు సైదులు యాదవ్, హాసన్ మియా, శీలం నాగరాజు లు మాట్లాడుతూ సోమవారం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్న మెగాస్టార్ చిరంజీవి నటించిన మన న్శక రవర ప్రసాద్ సినిమా ఘన విజ యం సాధించాలని కోరుకుంటు న్నామన్నారు. మెగాస్టార్ చిరం జీవి సినిమా సంక్రాంతి కి విడు దల కావడం ఈ పండగ జోష్ రెట్టింపును చేస్తుందని,ఈ సిని మా కోసం మెగా అభిమానుల తో పాటు సినీ అభిమానులంద రూ ఎంతో ఆశగా ఎదురుచూస్తు న్నారని అన్నారు. ఈ సందర్భం గా మెగా అభిమానులు పట్టణం లో రాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మెగా అభిమా నులు భాస్కర్, శివ, నాగరాజు, మహేష్, ఉదయ్, పవన్, చిరం జీవి, ఆకాష్, రాంబాబు, విజ య్, సత్యం, అల్లవుద్దీన్, పలు వురు అభిమానులు పాల్గొ న్నారు

# వాసవి క్లబ్, వనిత క్లబ్ లెజెండ్‌ల నూతన కమిటీ

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 11, ప్రభాత వార్త :**

సాయిబాబా కళ్యాణ మండపం లొ ఇటీవల ఎన్నికైన వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శుల, జోన్ చైర్మన్ లు అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిల ప్రమాణ స్వీకారం అట్టహాసంగా ఆదివారం నిర్వహించారు. 2026 వ నూతన వాసవి క్లబ్ ప్రెసిడెంట్ గా వీరవెల్లి వెంకటేశ్వర్లు (కొండలు) సెక్రటరీ గా ఉప్పల వెంకటేశ్వ ర్లు కోశాధికారీ గా కాళంగి నరసింహారావు, జడ్సీగా కరాలపాటి పాపారావు వాసవి వనిత క్లబ్ లెజెండ్ ప్రెసిడెంట్ పెనుగొండ రాజ్యలక్ష్మి వెంకటే శ్వర్లు సెక్రటరీ గా వెచ్చా శ్యామల మాధవ్ ట్రెజరర్ ఆరేటి వెంక టలక్ష్మి సాంబశివరావు జెడ్ సి పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటే శ్వర్లులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కోటగిరి రామకృష్ణ, డిస్టిక్ గవర్నర్ వీరవెల్లి సతీష్ కుమార్, సెక్రటరీ నూనె కిషోర్ కుమార్, ట్రెజరర్ వెంకటరమణ, గుండా ప్రవీణ్, పైడిమరి సతీష్, లోకేష్ పైడిమర్రి రామారావు, వంగవీటి గురుమూర్తి పబ్బా గీత, ఓరు గంటి రమాదేవి ఉప్పల రామ్ నరేష్ దాస నాగేశ్వ రావు మాశెట్టి అనంత రాములు ఓరుగంటి నాగేశ్వరరావు బచ్చు రామా రావు పేరూరి అశోక్ మట్టపల్లి వెంకటనారాయణ శ్రీమన్నా రాయణ, గోపాల కృష్ణమూర్తి వరగాని శ్రీనివాస రావు శేఖర్ సతీషు శ్రీనివాసరావు కొండల రావు మురళి అనంత రాములు స్వామి గోపి నాని చంద్రశేఖర్ చిరంజీవి కిరణ్ దయాకర్ ప్రవీణ్ నరసింహారావు ఆంజనేయులు శ్రీనివాస్ మధుసూదన్ రావు గణేష్ శ్రీనివాస్ రావు చంద్రశేఖర రావు సమత శేషు కుమారి ధనలక్ష్మి వరలక్ష్మి నిత్యశ్రీ జ్యోతి లక్ష్మీ మానస మనీ అనురాధ రమాదేవి పుష్ప జగన్మోహిని మంజుల ఉమా విజయలక్ష్మి మోనిక అపర్ణ శృతి శిరోమణి సుజాత గీత స్రవంతి పావని సుభాషిని పబ్బా స్రవంతి చిరంజీవి సుమారు 600 మంది ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు






# పురపోలుకు సీపీఐ ఎంఎల్ మాస్లైన్ సిద్ధం

**నేరేడుచర్లజనవరి 11 ప్రభాతవార్త**



త్వరలో జరగనున్న పురపోలుకు సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పోటీకి సిద్ధంగా ఉంటుందని, బరిలో నిలబెట్టి అభ్యర్థులను గెలిపించు కుంటామని ఆపార్టీ జిల్లా నాయకులు వాసా పల్లయ్య తెలిపారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఆదివారం నేరేడుర్లలో సీపీఐ ఎంఎల్ మాస్లైన్ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి వార్డులో పోటీ చేసేందుకు సభ్యులు సిద్ధంగా ఉండాలని సూచించారు. సమావేశంలో డివిజన్ కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, పివైఎల్ జిల్లా కార్యదర్శి వాస కరుణాకర్, టియుసిఐ జిల్లా నాయకులు రజాక్, ఉబ్బపల్లి సైదలు, పిడిఎస్ఈయ్యూ నియోకవర్గ కార్యదర్శి మాతాంగి విజయ్, తాళ్లూరి రంగయ్య, ఆటో యూనియన్ నాయకులు ఆనందర్, పిఓడబ్ల్యూ జిల్లా నాయకులు సయ్యద్ రేష్మ, నాగేంద్ర, సుమలత, పుల్లమ్మ తదితరులు ఉన్నారు.

# కన్నుల పండువగా 108 గంగాళములతో కుడార్రై ఉత్సవం

**మేళ్ళచెరువు జనవరి 11 ప్రభాతవార్త:**



స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగర్కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవ 27వ రోజు కార్యక్రమాలలో భాగంగా 216 లీటర్ల పాలు, 216 కె.జీ.ల పంచదార, 11 కె.జీ.ల నెయ్యి, 11 కె.జీ.ల జీడిపప్పు, కిస్మిస్, యాలకులతోశాస్త్రోక్తముగా తయారుచేసిన కుడార్రై 108 గంగాళాముల ప్రసాద ఉత్సవకార్యక్రమాలు, అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరన భజనలు, గుడిసేవలు, తిరుప్పావై 27వ పాశురగానం, పఠనం కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నరగిరినాథుని రాఘవాచార్యులు, నరసింహా చార్యులు, రంగభట్టరాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, మృత్యుంజయశాస్త్రి, శివవిష్ణువరనశర్మ, శివధనుం జయశర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు, భట్టర్ శేషు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ యువసేన నూతన కమిటీ ఎన్నిక



**ఆలేరు, జనవరి 11, ప్రభాతవార్త:**

ఆలేరు మండలం శాయిగూడెం గ్రామంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ యువసేన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షులుగా బీమగాని సాయికుమార్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఆలేటి తరుణ్, గౌరవ అధ్యక్షులుగా బయ్య జ్ఞానేందర్, బైరి మహేందర్ గౌడ్, బీదని ఐలయ్య, ప్రధాన కార్యదర్శిగా ముద్దెపాక కర్ణాకర్, కోశాధికారిగా గంగదారి శివ ప్రసాద్‌ను నియమించారు. అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్లుగా కుండె గణేష్, వల్లపురెడ్డి దినేష్, రామోజీ అఖిల్, సోషల్ మీడియా బాధ్యతలుగా నల్లమాస ముకేష్ గౌడ్, సలహాదారులుగా గజ్జెల శేఖర్, కుండె మధు, గంగదారి కిరణ్, ముత్యం ఆంజనేయులు, ఉదరి రామకృష్ణ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు బీమగాని సాయికుమార్ గౌడ్ మాట్లాడుతూ, నూతన కమిటీ ద్వారా గ్రామాభివృద్ధి, యువజన సాధికారత, సమాజ సేవా కార్యక్రమాల్లో మరింత చురుకుగా ముందుకు సాగుతామని తెలిపారు.

## కుడారై ఉత్సవాల్లో పాల్గొన్న కల్లూరి

**రాజాపేట జనవరి 11 ప్రభాతవార్త**



రాజాపేట మండలం రఘునాథపురం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం జరిగిన కూడారై ఉత్సవానికి హాజరైన రాష్ట్ర టిఆర్ఎస్ నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ చింతకింది రామదాసు, వైస్ చైర్మన్ రాచకొండ స్వామి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రేణికుంట మాజీ సర్పంచి బోళ్ల కొండల్ రెడ్డి, బిఆరెస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్, బిఆరెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, మాజీ సర్పంచ్ గుర్రం సిద్ధిరాములు, కటకం వెంకటేశం, నల్ల అశోక్, కటకం చిన్న వెంకటేశం, బొద్దుల వెంకటేశం, పొట్టబత్తిని మల్లికార్జున్, బింగి బాలరాజు, చెన్న నరసింహారావు, నల్ల పాండు, గంజి పాండు, పాశికంటి శ్రీను, రాచకొండ శ్రీనివాస్, బింగి శివరాజు, బొద్దుల శ్రీకాంత్, కటకం పృథ్వి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న మేడారం సమ్మక్క-సారాలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల

**రాజాపేట, జనవరి 11, ప్రభాతవార్త :**



రాజపేట మండలం చిన్న మేడారం సమ్మక్క సమ్మక్క-సారాలమ్మ జాతరకు సంబంధించిన పోస్టర్‌ను ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమ్మక్క-సారాలమ్మ జాతర గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మహత్తర పండుగ అని పేర్కొన్నారు. జాతరను భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా నిర్వహించుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. ప్రభుత్వం తరఫున జాతర నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, రెండు గ్రామాల బూరుగుపల్లి కుర్రారం సర్పంచ్ లు చింతల సంపత్, బొడ్డు భాస్కర్, శ్రీ సమ్మక్క సారలమ్మ దేవస్థానం ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు చింతల అంజయ్య చింతల సత్తయ్య చింతల సంపత్ ఇతర కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## నేడు మార్కెట్ యార్డులో వ్యవసాయ పనిముట్ల పంపిణీ

**ఆలేరు, జనవరి 11,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకం లో భాగంగా ఆలేరు నియోజకవర్గంలోని రైతులకు రాయితీలపై వ్యవసాయ పనిముట్ల నేడు పంపిణీ చేస్తున్నట్లు ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరవుతున్నట్లు డివిజన్ పరిధిలోని ఎనిమిది మండలాలకు చెందిన అర్హులైన రైతులకు అది నాదిక వ్యవసాయ పనిముట్లు యంత్రాలను రాయితీ ధరలపై పంపిణీ చేయనున్నట్లు తెలిపారు వ్యవసాయ రంగంలో యాంత్రికరణ ప్రోత్సహించడం ద్వారా సాగు వ్యాయాన్ని తగ్గించి ఉత్పాదకతను పెంచడమే ఈ పథక ప్రధాన లక్ష్యం అని అధికారులు తెలిపారు ముఖ్యంగా చిన్న సన్నకారు రైతులకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలేరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రైతులకు పిలుపునిచ్చారు పెద్ద సంఖ్యలో రైతులు హాజరై ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**ఆలేరు ,జనవరి 11 ప్రభాతవార్త :**

ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. నూతన గ్రామ శాఖ అధ్యక్షునిగా బండి శ్రీను ఉపాధ్యక్షుడిగా కళ్లెపు నరేష్ ప్రధాన కార్యదర్శిగా జూకంటి గణేష్ కార్యదర్శిగా ఎలగందుల వెంకటేష్ సహాయ కార్యదర్శిగా ఆవునూరు శ్రీనాథ్ కోశాధికారిగా జాలపు కొండల్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్బంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ.నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరి పేరు పేరు నా ధన్యవాదములు తెలిపారు. గ్రామం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో దుసరి రాఘవేంద్ర, జాలపు సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

**మోటకొండూర్ :**

మండల కేంద్రంలో ఇందిరా కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు వంగ శివకుమార్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు శిరబోయిన మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం వంగ శివకుమార్ కు శాలువాతో సన్మానం చేసి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో 7 వ వార్డు సభ్యులు బుగ్గ సిద్దులు, మాజీ టౌన్ ప్రెసిడెంట్ అనంతుల నవీన్ రెడ్డి, గడ్డం వెంకటేష్ గౌడ్, ప్రతి కంఠం గౌతమ్ రాజు, జంపాల నాగచందర్, మమ్మద్ ఖలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తాను



**తుర్కపల్లి ,జనవరి 11 ప్రభాతవార్త**

పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని సర్పంచ్ గుగులోతు ధూప్సింగు నాయక్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలం గుజ్జవానికుంట తండా ప్రాథమిక పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించనున్న ప్రహరీ గోడ పనులను ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భద్రతా పాఠశాల అభివృద్ధికి తమ గ్రామపంచాయతీ మొదటి ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు




## నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆలేరు, జనవరి 11, ప్రభాతవార్త:**

ఆలేరు పట్టణంలో ఆదివారం వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం సంఘం అధ్యక్షుడు ఐడియా శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించరూ.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాసవి పరపతి సంఘం ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి, సభ్యుల మధ్య ఐక్యతా భావం బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి సారాబ్ సంతోష్, సభ్యులు సముద్రాల రవి, నీల రామన్న, బిల్దే సంతోష్, నాగబండి నాగేందర్, తోట ప్రశాంత్, మణికంఠ, ఎర్రం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రవీందర్ నేత మృతదేహానికి నివాళులర్పించిన ఆర్టిఐ కమిషనర్

**తుర్కపల్లి ,జనవరి 11 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెండెం రవీందర్ నేత మృతి చెందడంతో ఆయన మృతదేహానికి ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి, గ్రామ సర్పంచ్ సోమల వెంకటేశం లు నివాళులర్పించారు .దహన సంస్కారాల్లో పాల్గొని పాడెను మోశారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి ,మాజీ సర్పంచ్ పడాల చంద్రం, బోరెడ్డి మహిపాల్ రెడ్డి, డొంకెన రాజు గౌడ్, ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, పడాల శ్రీనివాస్, సోమల కరుణాకర్ ,కోట విజయ్, బోయిన అరవింద్, బండారి రవి, తరుణ్ శ్రీహరి, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు నివాళులర్పించిన పూర్వ విద్యార్థులు తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెండెం రవీందర్ నేత మరణించడంతో ఆయనతో చదివిన పూర్వ విద్యార్థులు రవీందర్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సింగం సత్తయ్య, పెండెం శ్రీనివాస్,గని ముక్కుల వెంకట చారి ,ఆకుల శ్రీనివాస్ ,పలుగుల గోపాల్ , పలుగుల శ్రీనివాస్, పలుగుల నాగేష్ ,వీర్ అశోక్, పూసల మల్లేశం, వీర రామచంద్రం, గడీల రామచంద్రం, నారా లక్ష్మీ నరసయ్య, గడ్డమీది నరసింహ, తదితరులు పాల్గొన్నారు

## జై శ్రీమన్నారాయణ బృందంచే పారాయణం.

**రాజాపేట జనవరి 11 ప్రభాతవార్త**



రాజాపేట మండల కేంద్రంలోని జై శ్రీమన్నారాయణ భక్త బృందం పలు దేవాలయాల్లో సామూహిక పారాయణం చేశారు. ప్రతి శనివారం రాత్రి మాదిరిగానే రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి (మఠం ) ఆలయంలో దేవాలయ జీర్ణోద్ధరణ మండల పూజ సందర్భంగా గోవింద నామాలు, విష్ణు, లలితా సహస్ర పారాయణాలు చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది

**నాగారం డిసెంబర్ 11 ప్రభాతవార్త.**

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని శాంతినగర్ గ్రామ సర్పంచ్ షహీనా యాకుబ్ వలి అన్నారు ఆదివారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆదేశానుసారం ప్రభుత్వం నుండి విడుదలైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ వైద్యం విద్యా విషయంలో ప్రభుత్వం ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఖర్చు చేస్తుందని ప్రజల శ్రేయస్సు కొరకు మంచి చేయాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య వైద్యం విషయంలో దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు ప్రభుత్వము నుండి శాంతినగర్ గ్రామానికి పార్టీలకు అతీతంగా షేక్ హుస్సేన్ 60000 పొదిల ఉపేందర్ 22000 నాగుల్ మీరా 26,000 యాకూబ్ బలి 15వేల రూపాయల నాలుగు చెక్కులను



పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లయ్య మండల మైనార్టీ అధ్యక్షులు సైదులు వార్డు మెంబర్లు సయ్యద్ ఉమారాణి సోషల్ మీడియా కోఆర్డినేటర్ అక్బర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిప్పలపల్లి శేఖర్ చందా ముక్క సాబ్ నాగుల్ మీరా సత్తయ్య యాదగిరి వలి తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలు కొనసాగిద్దాం



**తుంగతుర్తి . జనవరి 11 ప్రభాతవార్త.**

అభ్యున్నతికి పాటుపడిన గొప్ప వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు పులుసు యాదగిరి గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో మండల గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన గౌడ సర్పంచులు, వార్డు సభ్యులను సన్మానించి అనంతరం నిర్వహించిన ఆత్మీయ సన్మానంలో పాల్గొని మాట్లాడుతూ గౌడ కులస్తులంతా ఐక్యంగా ఉండి సంఘటితం కావాలన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో నూతనంగా సభ్యత్వ నమోదు తో పాటు సంఘం బలోపేతానికి నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో పాటు గౌడ సంఘం నాయకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తునికి సాయిలు గౌడ్, మాజీ ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, మాజీ రామాలయ కమిటీ చైర్మన్ పులుసు వెంకటనారాయణ గౌడ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్, తొట్ల సుధాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ గడ్డం ఉప్పలయ్య గౌడ్, గుండగాని అంజయ్య గౌడ్, మద్దెల నర్సయ్య గౌడ్, చిర్ర నరేష్ గౌడ్, గుండగాని శ్రీనివాస్ గౌడ్, గుండగాని వీరయ్య గౌడ్, పాలకుర్తి వీరయ్య గౌడ్, కల్లు మల్లయ్య గౌడ్, బత్తుల జలేందర్ గౌడ్, గడ్డం సత్యనారాయణ గౌడ్, సర్పంచ్ కోరుకొప్పుల నరేష్ గౌడ్, ఉప సర్పంచ్ పొదిల యాదగిరి గౌడ్, వివిధ గ్రామాల వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## క్రీడలు శరీర దారుఢ్యతకు, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**నూతనకల్.. జనవరి 11 ప్రభాతవార్త.**

.క్రీడలు శరీర దారుఢ్యతకు, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఎస్సై నాగరాజు సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు జిల్లాల స్థాయి క్రికెట్, క్యారం ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వలన స్నేహభావం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు నకిరేకంటి



వెంకన్న, బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు మాదిరెడ్డి విజయేందర్ రెడ్డి, క్రాంతి రెడ్డి, వివేక్ రెడ్డి, విగ్నేశ్వర్, కళ్యాణ్, వేణు, ఉదయ్ రెడ్డి, మహేందర్, కిరణ్, వజీవుల్లా, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగాలైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**తుంగతుర్తి. జనవరి 11. ప్రభాతవార్త**

సంక్రాంతి పండగ సందర్భంగా ఈనెల 13వ తారీఖున లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పాలవరపు సంతోష్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల13వ తారీకున మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికిమహిళలు. బాలికలు పెద్ద ఎత్తునపోటీలో పాల్గొనాలని అన్నారు ఈ పోటీలో పాల్గొనదలచిన వారు ఉదయం 10 గంటలకు వచ్చి పేర్లు నమోదు చేసుకుని పోటీలో పాల్గొనాలని అన్నారు. ఈ ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు

## నూతన సర్పంచులకు సన్మానం

**నూతనకల్.. జనవరి 11 ప్రభాత వార్త.**




... ఇటీవల గెలుపొందిన నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి. పెద్దనేమిల సర్పంచ్ చలకంటి లావణ్య మధుసూదన్ రెడ్డిలను ఆదివారం మండల కేంద్రంలోని సమత పారామెడికల్ కళాశాలలో తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బాసనపల్లి మల్లయ్య అళ్లగడప సత్యనారాయణ రెడ్డి బందు కృష్ణయ్య ఇమామ్ అలీ తదితరులు పాల్గొన్నారు

## అశేష భక్త జన సందోహం నడుమ సాగిన కూడారై ఉత్సవం



**సూర్యాపేట టౌన్, జనవరి 11, ప్రభాతవార్త:**

స్థానిక జిల్లా కేంద్రంలోని శ్రీ విజయాంజనేయ స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం కూడారై కార్యక్రమం అర్చకులు మరింగంటి వరదాచార్యులు ఘనంగా నిర్వహించారు.108 గంగాళంలతో గోదారంగనాయక స్వాములకు పాయస నివేదన చేశారు.భక్తుల కోలాహలం నడుమ కూడారై పాయస నివేదన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు ఆలయ ట్రస్ట్ చైర్మెన్ కొప్పుల కరుణాకర్ రెడ్డి, కమిటీ అధ్యక్షుడు మండల్ రెడ్డి వెంకట్ రెడ్డి కమిటీ గౌరవ సలహా దారులు కీసర అంజన్ రెడ్డి, పోతుగంటి రామారావు, కొలిశెట్టి శ్రీకాంత్ ,భక్తులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త

## క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

**తుంగతుర్తి. జనవరి 11. ప్రభాతవార్త.**



క్రీడల తో యువతలో స్నేహం పెంపొందుతుందని , క్రీడా స్ఫూర్తి పెరుగుతుందని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు దీప్లా నాయక్ ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించి మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరిక ధారుఢ్యానికి తోడ్పడుతాయని అన్నారు. క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. నేటి గ్రామీణ క్రీడలే రేపటి భావిభారత క్రీడాకారులుగా ఎదగడానికి తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కోరుకొప్పుల నరేష్ గౌడ్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ రామడుగు నవీన్ చారి, సర్పంచ్ గుగులోతు రాజశేఖర్, వార్డు మెంబర్లు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**. తిరుమలగిరి జనవరి 11 ప్రభాత వార్త.**



వడ్డెర జాతి ఆణిముత్యం, స్వాతంత్ర సమరయోధులు, వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరంరాష్ట్ర ఉపాధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ ఓబన్నకు స్వతంత్ర సమరయోధుడిగా ఆనాడు రజాకర్లపై తిరుగుబాటు చేసిన నాయకుడని వారన్నారు ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారులు కొత్తగట్టు మల్లయ్య, కడెం లింగయ్య, ఎల్సోజు దీనదయల్, కందుకూరి ప్రవీణ్,యాదవ సంఘం పట్టణ అధ్యక్షులు జక్కుల రమేష్ రజక సంఘం మండల అధ్యక్షులు పూలిమామిడి సోమయ్య, వడ్డెర సంఘం మండల అధ్యక్షులు ముద్దంగుల యాదగిరి, వడ్డెర సంఘం నాయకులు రూపాని రాములు, ఒర్సు రాజు, దండుగుల మల్లేష్, ఫీట్ల సారయ్య, వల్లపు సతీష్, రాపాని అంజయ్య, వల్లపు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



**నూతనకల్.. జనవరి 11 ప్రభాతవార్త**

..సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఒక వరం లాంటిదని తుంగతుర్తి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు అన్నారు.ఆదివారం మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన కుంట జయమ్మ అనారోగ్యానికి గురికావడంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన రూ.60000 చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సైరెడ్డి సుధీర్ రెడ్డి, పాల్వాయి రవీందర్, చూడి విజయరెడ్డి, గంగాధరి నాగరాజు, సైరెడ్డి ఆదిరెడ్డి, యనగందుల యాదగిరి, టీపి రెడ్డి లింగారెడ్డి, దిలీప్ రెడ్డి, మాతంగి గోవర్ధన్, కట్ట అర్జున్ రెడ్డి, కట్టపోలోజు శ్రీను, దామెర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఆర్థిక బరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

**బాబురావ్ భువనగిరి రూరల్ జనవరి 11 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఆర్థిక భరోసా కలిగిస్తుందని, స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మండల పరిధిలోని బోల్లేపల్లిలో ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. గ్రామానికి చెందిన దూసరి సురేష్ కి యాభై ఏడు వేలు, గడ్డమిది యాదయ్యకి ఇరవై ఒక వెయ్యి ఐదు వేలు,ధరణికోట కమలమ్మ కి అరవై వేలు,చిన్నపాక భానుప్రకాష్ యాభై మూడు వేలు,చెక్కల ను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కనకుంట్ల బాబురావ్ అందజేశారు. ఈ కార్యక్రమం లో, గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కిడి బాలయ్య, మాజీ ఎంపీటీసీ లు



చంద్రకళ, వీర స్వామి గౌడ్, గోద భాగ్య లక్ష్మి ్ర మల్లేష్,జిట్టా కృష్ణ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కనకుంట్ల కొండల్, వార్డ్ మెంబెర్స్, హేమంత్ రెడ్డి, కీర్తన సురేష్, సందెల మహేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## లంబోదర కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయస్థాయి స్వర్ణ నంది పురస్కారం

**మోత్కూర్, జనవరి 11 (ప్రభాతవార్త)**

:శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి సంక్రాంతి సంబరాల్లో భాగంగా మోత్కూర్ మున్సిపాలిటీకి చెందిన పద్మశాలి సామాజిక సేవకుడు పోచం కన్నయ్యకు జాతీయ స్థాయి స్వర్ణ నంది పురస్కారం లభించింది.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంగా పనిచేస్తున్న లంబోదర కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్‌లోని కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర టీఎస్ఎం చైర్మన్ యాదగిరి శేఖర్ రావు చేతుల మీదుగా పోచం కన్నయ్య అవార్డును స్వీకరించారు.ఈ సందర్భంగా లంబోదర కల్చరల్ అకాడమీ చైర్మన్ డాక్టర్ నక్క అశోక్, లాస్య దంపతులు, గుగ్గిళ్ల జగన్ గౌడ్,



లీగల్ అడ్వైజర్ నవీన్, ఉమామహేశ్వర్ మాస్టర్, సినీ యాంకర్ సంధ్య, డాన్స్ మాస్టర్ రాజేష్, యూట్యూబ్ డాన్సర్ లాస్య, నరేష్ బాబు, ఉమామహేశ్వరరావు, డాన్స్ మాస్టర్ చిన్నారుల తల్లిదండ్రులు తదితర కళాకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోచం కన్నయ్య మాట్లాడుతూ, ఈ అవార్డు తనను మరింత సేవాభావంతో పనిచేసేలా ప్రోత్సహిస్తుందని, సమాజానికి ఇంకా మెరుగైన సేవలు అందించే అవకాశం కలిగిందని తెలిపారు.

## క్రికెట్ విజేత టీంకు అభినందనలు తెలిపిన ఎంపిక

**మోత్కూర్ జనవరి 11 ప్రభాతవార్త**

మోత్కూర్ మండలం పొడిచేడు గ్రామంలో జిల్లా క్రికెట్ క్రీడోత్సవాల్లో విజేతగా గెలుపొందిన మోత్కూర్ మా ఎరిక్స్ క్రికెట్ జట్టుకు యాదాద్రి భువనగిరి జిల్లా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఆదివారం జరిగిన మోత్కూర్ మావేక్స్.. !! కొండగడప జట్ల మధ్య జరిగిన మ్యాచలో 38 పరుగుల తేడాతో ఘన విజయం సాధించారు. మొదట బాటింగ్ చేసిన మోత్కూర్ మావేక్స్ 8 ఓవర్లకు 78 పరుగులు సాధించారు అనంతరం 79 పరుగుల లక్ష ్య చేదనలో కొండగడప టీం ని నిర్నిత



ఓవర్లకు 40 పరుగులు సాధించారు.ఈ మ్యాచ్ అనంతరం భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మోత్కూర్ మావేక్స్ టీంకు అభినందనలు తెలిపారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయుత



**వలిగొండ జనవరి 11 ప్రభాతవార్త**

: మండలంలోని ఏదుళ్లగుడెం గ్రామానికి చెందిన నోముల నర్సిరెడ్డి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందగా అతని క్లాస్మేట్స్ 2006 2007 ఉజ్వల హై స్కూల్ 10వ తరగతి బ్యాచ్ సౌజన్యంతో సమకూర్చిన 51,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం మిత్రులు అతని కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి అందజేశారు. ఈ కార్యక్రమంలో గోదా రంజిత్, రాజు, ఎల్లుండ కృష్ణారెడ్డి, దంతూరి అరుణ్ కుమార్, జిట్ట ప్రశాంత్ రెడ్డి, జోగు సురేష్, పడాల ఉపేందర్, బోడపట్ల ప్రవీణ్ రెడ్డి, ఎడమ రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ అలకుంట్ల సుధాకర్‌కు ఘన సన్మానం

గుండాల జనవరి 11 ప్రభాతవార్త :తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధికి అంకితభావంతో సేవలందిస్తున్న సర్పంచ్ అలకుంట్ల సుధాకర్‌ను గజమాలతో ఘనంగా సత్కరించారు. గ్రామంలో మోలిక సదుపాయాల అభివృద్ధి, పరిశుభ్రత కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చేస్తున్న కృషిని గుర్తించి ఈ ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రజలతో నేరుగా మమేకమై పని చేసే నాయకుడిగా అలకుంట్ల సుధాకర్ మంచి గుర్తింపు పొందుతున్నారని తెలిపారు. గ్రామాభివృద్ధిలో ఆయన చూపుతున్న చొరవ, పారదర్శకత ఇతర ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తోందని ప్రశంసించారు.

## క్రీడలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించడంలో పాలక ప్రభుత్వాలు విఫలం



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

గ్రామీణ స్థాయి క్రీడల అభివృద్ధికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించడంలో పూర్తిగా విఫలమయ్యాయని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం విమర్శించారు.ఆదివారం అర్బన్ కాలనీలో అర్బన్ కాలనీ డెవలప్‌మెంట్ కమిటీ, డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించి మాట్లాడుతూ, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించడంలో నిరక్ష ్యం వహిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా, గ్రామస్థాయి క్రీడలకు గుర్తింపు ఇవ్వడంలో, ప్రత్యేక బడ్జెట్ కేటాయించడంలో మాత్రం ఎలాంటి మార్పు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాల్లో అనేకమంది యువత క్రీడల పట్ల ఆసక్తి చూపుతూ మట్టిలో మాణిక్యాల్లా ఎదుగుతున్నా, వారిని గుర్తించి ప్రోత్సహించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో పాలక ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించడం లేదని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడల పట్ల తమ స్పష్టమైన వైఖరిని చూపడంలో విఫలమయ్యాయని అన్నారు.జిల్లావ్యాప్తంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సంక్రాంతి క్రీడోత్సవాలను ప్రజలు పెద్ద ఎత్తున ఆదరించి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కమిటీ డైరెక్టర్ షేక్ అమిద్ పాషా, అర్బన్ కాలనీ డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండి సాజిద్, ఫయాజ్, సందీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## సంక్రాంతి కానుక కిట్టును ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కుంభం



**బీబీనగర్, జనవరి 11 ప్రభాతవార్త**

మండలంలోని కొండమడుగు గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సుర్వి రామచందర్ గౌడ్ జ్ఞాపకార్థం (ఎస్ ఆర్ జి) ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అందజేయనున్న సంక్రాంతి పండుగ నిత్యవసర వస్తువుల కిట్టును ఆదివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభింపజేయించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వేణు గౌడ్ మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థంగా గ్రామంలోని ప్రతి ఒక్కరికి సంక్రాంతి పండుగకు వంటకాలకు అవసరమయ్యే 7 రకాల తో కూడిన తిను పదార్థాల, కిరాణా సామాగ్రి కిట్టును కానుకగా అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుర్వి తులసి, నాయకులు ఎర్కల శ్రీనివాస్ గౌడ్,భువనగిరి పరమేష్ గౌడ్,దూసరి మహేష్ గౌడ్, మీసాల నర్సింహ్మ,రాక్ బాబు, గుండ్ల కరుణాకర్,వనందాస్ సాయి,చినగల్ల రాము,తుమ్మల భాను గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన క్లాస్‌మేట్స్

**గుండాల, జనవరి 11 ప్రభాతవార్త**

: గుండాల మండ్నల వెల్మజాల గ్రామంలో గురుకు ప్రశాంత్ (కారోబార్) తండ్రి గురుకు మల్లయ్య ఇటీవల అకాల మరణం చెందారు. ఈ విషాద ఘటన తెలుసుకున్న 2006-2007 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి క్లాస్‌మేట్స్ స్పందించి, మానవతా దృక్పథంతో వారి కుటుంబానికి అండగా నిలిచారు.ఈ సందర్భంగా 10వ తరగతి (2006-2007 బ్యాచ్) తరఫున రూ. 15,100/ నగదు ఆర్థిక సాయాన్ని గురుకు ప్రశాంత్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో తమ స్నేహితుడి కుటుంబానికి సహాయం చేయడం తమ బాధ్యతగా భావించి ఈ సాయం అందించినట్లు క్లాస్‌మేట్స్ తెలిపారు.ఇలాంటి సహాయ కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, స్నేహబంధాల విలువను చాటిచెబుతున్నాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

## ఆలేరు నియోజకవర్గంలో 12 వేల చెక్కుల పంపిణీ

**యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాతవార్త):**

గత రెండు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా పాలనలో ఆలేరు నియోజకవర్గంలో సుమారు 12 వేల మందికి ఆరోగ్యశ్రీ ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు.ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలోని తన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణలక్ష్మీ ్ర పథకం కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు సంబంధించిన సుమారు 200 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, మరో 100 మందికి కళ్యాణలక్ష్మీ ్ర చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణలక్ష్మీ ్ర వంటి పథకాల ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందుతున్న ఆర్థిక సాయం ప్రజలు అనారోగ్యం, అత్యవసర పరిస్థితుల్లో ఎదుర్కొనే ఇబ్బందులను గణనీయంగా తగ్గిస్తున్నదని అన్నారు. అలాగే కళ్యాణలక్ష్మీ ్ర పథకం ద్వారా యువతులకు వివాహ వ్యయాలు తగ్గి కుటుంబాలకు మేలు జరుగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలు

మల్హార్‌రావు, జనవరి 11, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్లలో ఆదివారం తొలితరం స్వతంత్ర సమరయోధుడు ఒడ్డె ఓబన్న 219 వ జయంతి వేడుకలను వడ్డెర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చల్ల కుమారస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్ పాల్గొన్నారు. అదేవిధంగా కార్యక్రమంలో వార్డు సభ్యులు ఒన్న తిరుపతిరావు, చల్ల మహేందర్, ఇందారపు సారయ్య బీసీ సంఘం నాయకులు రాజేందర్, చంద్ర చారి, మహేష్ మరియు కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మేడారం భక్తుల కోసం 'సర్పంచ్' ఉదారత..

-పట్టించుకోని ఎన్‌హెచ్ అధికారులు...

-రంగంలోకి దిగిన సర్పంచ్ గడవేని పవిత్ర-దేవేందర్ యాదవ్



**కాటారం, జనవరి 11, ప్రభాతవార్త** మేడారం జాతరా కొన్ని రోజుల్లో సమిపిస్తున్న తరుణంలో రోడ్డు ప్రయాణ మార్గనికి ఇరువైపులా మూల మలుపుల వద్ద పొదలు, పిచ్చి మొక్కలు ప్రధాన రహదారిపై విస్తరించి వాహనాల రాకపోకలకు అటంకంగా మారి భక్తులకు ఇబ్బందిగా మారింది. అధికారులకు పలు మార్లు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నోటీస్ ఇచ్చిన కూడా అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోయేసరికి గ్రామ పంచాయతీ సర్పంచ్ గడవేనా పవిత్ర-దేవేందర్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి శాగంటి రాకేష్ స్పందించి తమ సొంత నిధులతో 3 రోజులపాటు డోజర్ ద్వారా రోడ్డు కిరువైపులా పొదలు, చెత్తను పూర్తి స్థాయిలో తొలగించడం జరిగింది. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ ప్రజలు, కాటారం మండల ప్రజలు, మేడారం జాతరకు వెళ్లే భక్తులు సర్పంచ్ గడవేనా పవిత్ర-దేవేందర్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజలకు చేరువగా 'వార్త' సేవలు...

-మహముత్తారం సర్పంచ్ కొండగోర్ల బాపు

-మహముత్తారంలో ఘనంగా 'వార్త' క్యాలెండర్ ఆవిష్కరణ

**మహముత్తారం, జనవరి 11, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలకేంద్రంలో ఆదివారం 'వార్త' దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సర్పంచ్ కొండగోర్ల బాపు ముఖ్య అతిథిగా హాజరై వారి చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సర్పంచ్ కొండగోర్ల బాపు మాట్లాడుతూ..దశాబ్దాలుగా 'వార్త' దినపత్రిక ప్రజల పక్షాన నిలుస్తూ, గ్రామీణ ప్రాంత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసకువెళ్లడంతో కీలక పాత్ర పోషిస్తుందని కొనియాడారు. నిరంతరం వార్తలను ప్రజలకు చేరవేస్తూ, విశ్వసనీయతను కాపాడు కుంటున్న పత్రికా యాజమాన్యానికి, ప్రతినిధులకు ఆయన శుభా కాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సహకార సంస్థ(జీసీసీ) డైరెక్టర్ రాంనేని వెంకట్రాజం, వార్డు సభ్యులు బచ్చల లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జాడి బాపు, అశోక్, ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

## గడ్డం క్రాంతిని సన్మానించిన జాతీయ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి

మల్హార్‌రావు, జనవరి 11, ప్రభాతవార్త

మండలంలోని చిన్నతుండ్ల గ్రామానికి ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికైన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి రణ దేవ్‌ను జాతీయ యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రోహిణి ఆధ్వర్యంలో ఆదివారం మంథని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్, పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంకూరి అవినాష్, మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, మంథని మండల అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, టౌన్ అధ్యక్షులు పెంటరీ రాజుతో పాటు ఆయా మండలాల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిద్దె తోటల సాగుతో సంపూర్ణ ఆరోగ్యం

కోదాడ, జనవరి 11, ప్రభాతవార్త :



మిద్దె తోటల సాగుతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ఖమ్మం కు చెందిన మిద్దె తోటల సాగు నిపుణుడు కే. శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని డాక్టర్ సుమతికి చెందిన ప్రకృతి పెరటి తోటలో కోదాడ, ఖమ్మం సీ టీ జీ గ్రూపు ఆధ్వర్యంలో మిద్దె సాగుదారుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పట్టణాలకు చెందిన ప్రతి ఒక్కరూ ఇంటిపై కూరగాయలు సాగు చేసుకోవాలన్నారు. రోజు రోజుకూ కూరగాయల సాగులో రసాయనాల వినియోగంతో ప్రాణాంతక రోగాలు సోకుతున్నాయాన్నారు. మిద్దె తోటల సాగుతో కూరగాయల ఖర్చు ఉండదన్నారు.మిద్దె తోటల సాగులో సహజ సిద్ధ మెలకువలు వివరించారు. అనంతరం నడిగూడెం కు చెందిన ప్రకృతి వ్యవసాయ ప్రచారకర్త కిసాన్ సేవారత్న మొలుగూరి గోపయ్య మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి రైతు తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సుమతి, రోజా, కరుణ, రమ, మంజుల, పద్మ, కరుణాకర్, కోదాడ, ఖమ్మం సీ టీ జీ గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## వివేకానందలో మిన్నంటిన సంక్రాంతి సంబరాలు..!

-కన్నుల పండువగా ముందస్తు సంక్రాంతి సంబరాలు..

-అలరించిన హరిదాసుల కీర్తనలు, రంగురంగుల ముగ్గులు..

-సృజనాత్మకతకు వివేకానందలో వేదికైన రంగవల్లులు

**కాటారం, జనవరి 11, ప్రభాతవార్త** కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల వివేకానంద పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా భోగిమంటలు, ముగ్గుల పోటీలు, కైట్స్ ఫెస్ట్ మొదలగు కార్యక్రమలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఈ వేడుకలలో హరిదాసుల వేష ధారణలతో పాటు, భోగి మంటల చుట్టూ పాటలు పాడుతు నృత్యాలు చేయటం, గాలిలోకి పతంగులను ఎగురవేయటం, వివిధ రంగవల్లులతో విద్యార్థులు కనబరిచిన సృజనాత్మాకతకు నిదర్శనంగా చెప్పవచ్చునని అన్నారు. ఈ సంధర్బంగా పాఠశాల ప్రిన్సిపాల్ వలుస వందన, కరస్పొరెంట్ వలుస వెంకటేశ్వర్లు భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షల ప్రాముఖ్యతను తెలియజేశారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. యాజమాన్యం తమ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు స్వీట్లు పంచడంతో శుభ వేడుక ముగిసిందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు..

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని జిల్లా బిసి సంక్షేమ అధికారి ఇందిర తెలిపారు. ఆదివారం ఐడిఓసి కార్యాలయంలోని బిసి సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..వడ్డే ఓబన్నజయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న అని కొనియాడారు. ఓబన్న ఆనాడు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జరిపిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. వడ్డె ఓబన్న ఆశయాల సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ బిసి సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు దారంగి మంజుల, శివరాత్రి రమేష్, మిర్యాల మల్లయ్య, వడ్డెర సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం

త్రిపురారం జనవరి 11 ప్రభాత వార్త.

మండలంలోని కామారెడ్డి గూడెం విద్యుత్ ఉపకేంద్రం నకు విద్యుత్ సరఫరా చేసి నిడమనూరు మండలం ఎర్రబెల్లి 132/33 కే.వి ఈ హెచ్ టీ ఉపకేంద్రం లో నిర్వహణ పనులు ఉన్నందున ఈ నెల 12న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతున్నట్లు మండల విద్యుత్ ఏఈ అ డావత్ బాలు తెలిపారు. ఆదివారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ కామారెడ్డి గూడెం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల గృహ, వాణిజ్య, వ్యవసాయ వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గమనించి విద్యుత్ సిబ్బంది ఉద్యోగులు అధికారులకు సహకరించాలన్నారు.

## నాగరాజు కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

త్రిపురారం, జనవరి 11. ప్రభాతవార్త:

మండలంలోని అంజన పల్లి గ్రామానికి చెందిన పోకల నాగరాజు ఇటీవల అకాలంగా మృతి చెందడంతో ఆయన కుటుంబానికి అతని స్నేహితులు ఆదివారం 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అతని స్నేహితులు అవి రెండ్ల జానయ్య, పడిశల సైదులు, గ్యార నాగయ్యలు మాట్లాడుతూ చిన్ననాడు మాతో కలిసి చదువుకున్న నాగరాజు చిన్న వయసులోనే చనిపోవడం చాలా బాధాకరమని అతని కుటుంబాన్ని ఆదుకోవాలని ఉద్దేశంతో స్నేహితులందరము సమిష్టిగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్స రాజు, సత్యనారాయణ,రవీందర్ తదితరులున్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 11



మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో ఒడ్డే ఓబన్న 219 వ జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానికులు, నాయకులు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి గూడెం ఎనిమిదవ వార్డ్ మెంబర్ సూరా ఆంజనేయులు ఆధ్వర్యం లో గ్రామ సర్పంచ్ ఇల్లెందుల కిట్టు కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్డ భూపాల్ రెడ్డి,వార్డు సభ్యులు మేడి వాసుదేవ్, వడ్డేపల్లి నాగేష్, వడ్డెర సమితి, నాయకులు ఆలకుంట,ఇద్దయ్య, చంద్రయ్య,లింగస్వామి, శివ యోగి, వరికుప్పల లింగస్వామి,గొలుసుల సునీల్, శివరాత్రి రమేష్ రూపని, ముత్యాలు, లింగయ్య, నరసింహ,శివ, అఖిల్ ,ఓర్సు లక్ష్మణ్, లింగయ్య గండికోట,ఎల్లయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మునగాల, జనవరి 11, ప్రభాతవార్త :



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2011 12 సంవత్సరం లో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పాఠాలు చెప్పిన గురువులను పూల మాలలతో శాలువాలతో సన్మానించారు. వారు స్థిరపడ్డ అటువంటి వివిధ వృత్తుల గురించి ఒకరికొకరు చెప్పుకుంటూ ఆనందోత్సవ గడిపారు. ప్రతి విద్యార్థి సమాస శ్రేయస్సుకు కృషి చేయాలని ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్మోహనరావు, అల్లా బక్షి , ఖజా మొయినుద్దీన్, మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆగడాలను అరికట్టడానికి బి ఆర్ఎస్ ఏకం కావాలి

. మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ..





.. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పై ప్రజల తిరుగుబాటు .... కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులతో ప్రజల్లోకి వెళ్ళండి నేరేడుచర్ల జనవరి 11 ప్రభాతవార్తాప్రష్టంలో కాంగ్రెస్ పార్టీ ఆగడాలని అరికట్టడానికి బి ఆర్ఎస్ శ్రేణులు ఏకం కావాలని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆదివారం సాయంత్రం స్థానిక ఏ వన్ ఫంక్షన్ హాల్ లో పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు. తాజాగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ సత్తా చాటిందన్నారు. పోలీసులు, కాంగ్రెస్ గూండాలు, అధికారులు ఒకవైపు నిలిస్తే టిఆర్ఎస్ శ్రేణులంతా మరోవైపు నిలిచి మంత్రి ఇలాకాలో మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు వీరోచితంగా పోరాడి విజయ డంకా మోగించారని అన్నారు. పార్టీ రహితంగా జరిగిన ఎన్నికల్లోనే టిఆర్ఎస్ పార్టీ ఇంత సత్తా చూపిందని ఇక కారు గుర్తు కనిపిస్తే ఏం జరుగుతుందో మీ ఊహకే వదిలేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు 420 హామీలతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిందని రూ 2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి రైతులను మోసగించారని, ప్రతి మహిళకు 2,500 , ఆటో కార్మికులకు 1000, రూపాయలు, షాదీ ముబారక్ లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తామని ఆడబిడ్డలను మోసగించారని , నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ప్రతి ఏడాది రెండు లక్షల ఉద్యోగాలు, పెన్షన్లు రెట్టింపు చేస్తామని వృద్ధులను వికలాంగులను మోసగించారని ఇలా చెప్పుకుంటూ పోతే చాలా మోసాలే మిగిలి ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ ఏం చేశారో ప్రజలకు చెప్పుకోవడానికి ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ పోలీసులతో అధికారులతో కుమ్మక్కై దిగజారుడు రాజకీయాలతో ప్రతిపక్షాలను అడగదొక్కాలని చూస్తుందని విమర్శించారు. అన్యాయాల పై ప్రశ్నిస్తే పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించి కేసులు బనాయించి జైళ్ళ పాలు చేయాలని చూస్తున్నారని కాంగ్రెస్ ఆగడాలను అరికట్టేందుకు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఏకం కావాలని పిలుపునిచ్చారు.ఏ కార్యకర్తకు ఇబ్బంది ఎదురైనా అవసరమైతే తానే స్వయంగా ఆదుకుంటానన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ చేపట్టిన అభివృద్ధి పనులు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి విస్తృతస్థాయిలో ప్రచారం చేసి మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అంతకు ముందు పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన బిఆర్ఎస్ సర్పంచులకు వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు.వీరందరికీ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే సన్మాన కార్యక్రమాన్ని త్వరలో ప్రకటిస్తానన్నారు.ఈ సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు మారి పెద్ది శ్రీనివాస్ గౌడ్,నేరేడుచర్ల మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ జయ బాబు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ జెడ్పిటిసి అన్నపరెడ్డి నారాయణరెడ్డి, వెంకటనారాయణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ లు నాగండ్ల శ్రీధర్, ఇంజమూరి యశోద రాములు, నాయకులు రాపోలు నవీన్, కొణతం లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో వాహనాల తనిఖీ

గుండాల, జనవరి 11 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ పరిసర ప్రాంతంలో ఆదివారం వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని స్థానిక ఎస్సై తేజం రెడ్డి తన సిబ్బందితో కలిసి నిర్వహించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, రెండు జిల్లాల సరిహద్దుగా ఉన్న గుండాల మండలంలో ఈ తనిఖీలు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.ఈ సందర్భంగా వాహనాల్లో ఎలాంటి ప్రమాదకరమైన సామగ్రి తరలించకుండా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశాలను పరిశీలించారు. నిబంధనల ప్రకారం అవసరమైన పత్రాలు కలిగిన వాహనాలను తనిఖీ అనంతరం అనుమతిస్తూ పంపించారు.అలాగే, మైనర్ పిల్లలు వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించిన పక్షంలో సంబంధిత వాహనదారులపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు. రవాణా శాఖ నిబంధనల ప్రకారమే వాహనాలు నడపాలని, ఏ చిన్న పొరపాటు జరిగినా వాహనదారులకే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు.ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు, వాహనానికి సంబంధించిన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం ప్రమాదకరమని ప్రజలకు అవగాహన కల్పించారు. రహదారి భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఎస్సై సూచించారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:



గ్రామీణ క్రీడోత్సవాలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ అన్నారు .ఆదివారం ఆయప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం 2025-26 సన్నాహక సమావేశం స్థానిక బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన జీవనశైలిలో క్రీడలు అవిభాజ్య భాగమని అన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మానసిక ఒత్తిడిని తగ్గించి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. అలాగే క్రమశిక్షణ, బృందస్ఫూర్తి, జట్టుగా పనిచేసే తత్వం, నాయకత్వ లక్షణాలు, వ్యూహాత్మక ఆలోచన, విమర్శనాత్మక దృష్టిని క్రీడలు అలవర్చుతాయని పేర్కొన్నారు. నేటి ఆధునిక కాలంలో విద్య ఎంత అవసరమో, క్రీడలు కూడా అంతే అవసరమని స్పష్టం చేశారు.ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతి లోక్‌సభ నియోజకవర్గంలో క్రీడా పోటీలు నిర్వహించాలన్న పిలుపు మేరకు, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 'ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం - 2025-26' నిర్వహించాలని నిర్ణయించారని తెలిపారు.ఈ క్రీడా మహోత్సవాల్లో భాగంగా భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల్లో వివిధ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ పోటీలు ముఖ్యంగా యువత తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు మంచి వేదికగా నిలుస్తాయని అన్నారు.క్రీడా పోటీల విధానంమండల స్థాయిలో నమోదు చేసుకున్న జట్లను అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో క్రీడావారిగా డ్రా తీసి పోటీలు నిర్వహిస్తారు. .ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం భువనగిరి, ఆలేరు అసెంబ్లీ కోఆర్డినేటర్లు పడాల శ్రీనివాస్, ఒట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, పట్నం కపిల్, దయ్యాల కుమారస్వామి, రాజపేట సర్పంచ్ కోయ మధు, బీజేపీ నాయకులు పట్నం శ్రీనివాస్, మేడి కోటేష్, ఆకుతోట రామకృష్ణ, కట్కమోజు ఉషాకిరణ్, వెంకటేష్, పేరపు ఆనంద్, బీరు సురేష్, మలేయాల భారత్, తలపాలి రాజు, దేశాపండు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జహంగీర్
భువనగిరి రూరల్ జనవరి 11 ప్రభాతవార్త :



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటాలే మార్గమని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ అన్నారు.ఆదివారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచమంతా శాస్త్రీయంగా అభివృద్ధి చెందుతూ ఉంటే మన దేశంలో మాత్రం మూఢాచారాలకు కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని విమర్శించారు. సమాజంలో సామాజిక అసమానతలు, మహిళలపై దాడులు రోజురోజు పెరుగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. సోషలిస్టు దేశాల్లో ఎర్ర జెండా పాలనలో ఆకలి, దారిద్రం, దోపిడి, అణిచివేత లేకుండా ప్రజలందరికీ విద్యా, ఉద్యోగం ఉపాధి అందించడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. బిజెపి పాలనలో కులాల, మతాల పేరిట విద్వేషాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. విద్యా, వైద్యం సామాన్య ప్రజలకు అందని ద్రాక్షలా మిగిలిపోయాయని అన్నారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి, చీమలకొండూరు సర్పంచ్ పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి మల్లేష్, కొండమడుగు నాగమణి, సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, మాజీ సర్పంచులు బొల్లెపల్లి కుమార్, గునుగుంట్ల కల్పన, ఏదునూరి ప్రేమలత, గ్రామ సర్పంచ్ రాయపురం సురేష్, సిపిఎం మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, బొల్లపల్లి లీల, గ్రామ నాయకులు ఎండి జహంగీర్, కడారి కృష్ణ, స్వామి, మల్లేష్, కిషన్, పాండు, బాల మల్లేష్, బాలరాజు, కళ్యాణి, జ్యోతి, హేమలత, కావ్య, ప్రీతి, నజీమా తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు విద్యను దూరం చేసేలా మోదీ విధానాలు

భువనగిరి రూరల్ జనవరి 11 ప్రభాతవార్త



దేశంలో వికసిత్ భారత్ శిక్షా అదిష్టాన్ బిల్లు 2025 వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు మమత డిమాండ్ చేశారు.స్థానిక సుందరయ్య భవన్ లో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మమత మాట్లాడుతూ దేశంలో మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యను పేద దళిత, గిరిజన, ఆదివాసీలకు దూరంచేసేందుకు జాతీయ విద్యావిధానం తీసుకుని వచ్చారని అన్నారు..ఉన్నత విద్యలో వికసిత్ భారత్ శిక్షా అదిష్టాన్ బిల్లు పేరుతో విద్యా కేంద్రికరణ కోసం రాష్ట్రల హక్కులు కాలరాసి రాష్ట్రాలతో కనీసం సంప్రదింపులు చేయకుండా వారి హక్కులు కాలరాస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో జాతీయవిద్యావిధానం అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని,రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియామించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, శ్రీనివాస్,జగన్, ఇందు రాణి,ఉదయ్, జిల్లా కమిటీ సభ్యులు కార్తీక్,నరేందర్, నేహాల్ పాల్గొన్నారు.